# ప్రముఖ శైవ క్షేత్రం సోమప్ప



- మహా శివరాత్రి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు
- ఈనెల 16 నుండి 20 వరకు సోమప్ప జాతర

8లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 17, ఫిబ్రవరి 2023 16 పేజీలు





# పేదల కళ్లలో.. కంటి వెలుగు

- నల్గొండ జిల్లాలో విశేష స్పందన
- జిల్లాలో 75 వైద్య బృందాలతో కంటి పరీక్షలు
- తొలుగుతున్న కంటి సమస్యలు
- సంబురపడుతున్న సబ్బండ వర్గాలు
- పేదల కంటికి వెలుగు

నల్గొండ, ప్రభాతవార్త : సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది. ఈ పథకాన్ని జనవరి 19 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులతో కలిసి శిబిరాల నిర్వహణకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు.

జిల్లాలోని 31 మండలాలలో 844 గ్రామపంచాయతీలు, 8 పురపాలికల్లో పరిధిలోని 182 వార్డుల్లోని 18 ఏళ్లపైబడిన వారు 7,90,000 మందికి కంటి పరీక్షలు చేయనున్నారు. ఇందుకోసం 74 బృందాలు, ఒకటి బఫర్ బృందంతో కలిపి 75 బృందాలతో ఒకోక బృందంలో 10 మందిని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం అదేశించిన మరుసటి రోజు నుండి జిల్లా వ్యాప్తంగా ప్రణాళికలు



2లో...

## యాదాద్రి భువనగిరి జిల్లాలో త్వరలో
# మెడికల్ కాలేజీ ఏర్పాటు

- ఏప్రిల్ మాసంలో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్‌ల పంపిణీ ప్రారంభం
- పేల్చేవారు, కూల్చేవారు కావాలా ..?
- అభివృద్ధి చేసేవారు కావాలా ..?
- కేసిఆర్ జన్మదినం ఒకరోజు ముందు ఆలేరు ప్రజలకు కానుకగా 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన
- యాదగిరిగుట్ట సభలో పాల్గొని మాట్లాడిన మంత్రి హరీష్‌రావు



2లో...

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినం ఒకరోజు ముందు ఆలేరు ప్రజలకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరగడం కానుక అని త్వరలో యాదాద్రి



# ఘోర ప్రమాదం

- కూలీల ఆటోను ఢీ కొట్టిన కంపెనీ బస్సు
- నలుగురు మహిళా కూలీలు మృతి.. మరో నలుగురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రుల్లో ఆటో డ్రైవర్, అతడి భార్య పరిస్థితి విషమం
- పరిశ్రమ ముందు బంధువుల ధర్నా
- మృతులకు న్యాయం చేయాలని డిమాండ్

2లో...

చౌటుప్పల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులోని గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో గల శ్వేతా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ(తెలుగు పచ్చళ్లు)లో దినసరి కూలీ పనుల కోసం మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన కూలీలు తమ నిత్యం గ్రామానికి చెందిన కొండ వెంకటేశంకు చెందిన ఆటోను తీసుకుని డాకోజు నాగలక్ష్మి(28), వరకాంతం అనసూయ(55) చిలువేరు ధనలక్ష్మీ(35), దేవరపల్లి శిరీష(30), కోయిగూర అఖిల,




# పేదల కళ్లలో కంటి వెలుగు

(మొదటి పేజీ తరువాయి..)

తయారు చేయడమే కాకుండా వాటిన అమలు చేయడం, నిరంతర పర్యవేక్షణ రోజువారి సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్, సమావేశాలతో ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరించుకుంటూ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి నేతృత్వంలో వారి సూచలతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖతో పాటు అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయిలో కంటి వెలుగు నిర్వహణలో భాగస్వాములై కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. నేత్ర సంబంధిత వ్యాధులతో వచ్చిన వారికి అప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కంటి జబ్బులతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందుల పంపిణీతోపాటు, అవసరమైన వారికి రీడింగ్ అద్దాలు ఇస్తుండగా, ప్రిస్క్రిప్షన్ అద్దాలు అవసరమై వారి ఆర్డర్ చేసి ఇవ్వడంతోపాటు వైద్య సలహాలు అందిస్తు ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను నమోదు చేస్తున్నారు.

## దగ్గరి చూపు సమస్యలే అధికం

జిల్లాలో అత్యధికంగా దగ్గరిచూపు కనిపించక ఇబ్బందిపడే వారే అధికంగా ఉన్నట్లు శిబిరాలలో నమోదవుతున్న లెక్కలు చెబుతున్నాయి. 40 ఏళ్ల వయస్సు పై బడిన చాలా మందికి దగ్గర చూపు కనిపించడం లేదని శిబిరానికి వస్తున్నారు. ఇలాంటి వారికి తక్షణమే రీడింగ్ గ్లాసెస్ అందజేస్తున్నారు. ఇందులో జనవరి 19 నుండి ఫిబ్రవరి 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 1,80,529 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో మహిళలు 87822 మంది, పురుషులు 92707 మంది ఉన్నారు. కంటి అద్దాలు 18780 మందికి అవసరం కాగా వారికి తగిన విధంగా అద్దాలు తయారు చేయడం జరుగుతోంది. సాధారణ కంటి సమస్యలతో 79742 మంది ఉన్నారు. కాటరాక్ట్ 22247 మందికి, కార్నియా 2250 మందికి, మెల్లకన్ను 603 మందికి, పెటరీజియం 12291 మందికి, వక్రీభవన లోపం 46593 మందిలో పై విధంగా సమస్యలతో బాధపడుతున్నారు. ఇవి కాకుండా కంటి సమస్యలతో వస్తున్న 81391 మందికి చుక్కల మందులతో పాటు విటమిన్ ఏ,డీ, బీకాంప్లెక్స్ టాబ్లెట్లు పంపినీ చేస్తున్నారు. 50 ఏళ్ల పై బడిన వారు అత్యధికంగా మోత బిందు సమస్యతో బాధపడుతున్నారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి చికిత్స చేసే సమయాన్ని చరవాణి ద్వారా సమచారం చేరవేరుస్తామని చెబుతున్నారు. ఇదివరకే శస్త్ర చికిత్స పూర్తయి ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యులు సలహాలు, సూచనలు అందజేస్తున్నారు.

## –75 బృందాలతో కంటి వైద్య శిబిరాలు

కంటి శిబిరానికి వచ్చిన ప్రతి వ్యక్తి వివరాలను డీఈఓ, ఏఎన్ఎంలు ట్యాబ్ ద్వారా ఎప్పటికప్పుడు డేటా నమోదు చేస్తున్నారు. దూరదృష్టి, దగ్గరి దృష్టికి సంబంధించిన పరీక్షలు చేస్తున్నారు. కంటిలో శుక్లాలు ఉన్నాయా? ఇన్ఫెక్షన్లు ఉన్నాయా? అనే విషయాలను పరిశీలిస్తున్నారు. ఒకవేళ శుక్లాఉ ఉంటే అప్తోమెట్రిస్ట్ ఆధ్వర్యంలో కంప్యూటరైజ్ పరీక్షలు చేస్తున్నారు. సాధారణ దృష్టి లోపాలను గుర్తిస్తే అక్కడికక్కడే రీడింగ్ గ్లాసెస్ ఇస్తున్నారు. ముందస్తుగానే 51,249 కంటి అద్దాలు సిద్ధం చేసి పెట్టడంతో ఎక్కడా అద్దాలు, మందుల కొరత రావడం లేదు.

## -కంటి వెలుగు పథకం - పేదలకు వరం

### -కొలను సునీత

గ్రామాల్లో కంటి సమస్యలతో ఎంతో మంది సతమతమవుతున్నారని అలాంటి వారికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం వరంగా మారింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి పరీక్షలకు జనం భారీగా తరలివస్తున్నారు. ఆర్థిక సమస్యలతో ఆస్పత్రులకు వెళ్ళలేని ఎంతో మందికి ఈ కేంద్రాల ద్వారా సరైన వైద్యం చేయడంతో పాటు, ఉచితంగా మందులు, అద్దాలు అందుతున్నాయి. అవసరం ఉన్న వారికి ఆపరేషనులన చేసేందుకు ఎంపిక చేస్తున్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న నాకు కూడా కంటి అద్దాలు వచ్చాయి. అద్దాల నాణ్యత బాగుంది. ఇంతకు ముందు తమకు కంటి సమస్యలు లేవనుకున్న ఎంతో మందికి ఈ పరీక్షలు ద్వారా సమస్యలు బయటపడుతున్నాయి. పైసా ఖర్చు లేకుండా మెరుగైన సేవలు అందుతున్నాయి. పరీక్ష కేంద్రానికి వచ్చే వాళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇంత బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి చిట్యాల మండల ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలియజేసింది.

## -ఉచితంగా అద్దాలు ఇచ్చారు.

### -మహమ్మద్ నసీం, శ్యాం చంద్ర వలస కూలీలు, ఉత్తరప్రదేశ్

కంటి వెలుగు పథకం బహుత్ అచ్చా హై అని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన మహ్మద్ నసీం, శ్యాం చంద్ర వలస కూలీలు అన్నారు. ఉపాధి కోసం ఇక్కడికి వచ్చి పరిశ్రమల్లో పని చేస్తున్నాను. కంటి చూపు సరిగ్గా కనబడనందు మా పరిశ్రమలో పనిచేసే తోటి కార్మికులు ఇక్కడ కంటి వెలుగు పథకంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి అద్దాలు కూడా ఇస్తున్నారని చెప్పడంతో ఇక్కడికి వచ్చాం. డాక్టర్లు కంటి పరీక్షలు చేసి, దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి ఉచితంగా కళ్లద్దాలు ఇవ్వడంతో గతంలో కంటే ఇప్పుడు చూపు స్పష్టంగా కనిపిస్తున్నది. కంటి అద్దాలు కూడా చాలా బాగున్నాయి. ఈ పథకంతో మాలాంటి పేదలకు ఎంతో ప్రయోజనం చూకూరుతుంది. కేసీఆర్ పెట్టిన కంటి వెలుగు పథకంలో కొత్తచూపు వచ్చినట్లు ఉంది. ఇంకా ఇలాంటి పథకాలు కేసీఆర్ మరెన్నో చేపట్టాలని అన్నారు.

## -కంటి వెలుగు పేదలకు ఎంతో ప్రయోజనకరం

### -చీమల లింగస్వామి, వెలిమినేడు

నాపేరు చీమల లింగస్వామి మాది వెలిమినేడు గ్రామం. వృత్తి డ్రైవర్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకం ప్రజలకు ఎంతో ప్రయోజనకరం. కండ్లు సరిగ్గా కనబడనందున నేడు చూయించుకునేందుకు కంటి వైద్య శిబిరానికి వచ్చాను. డాక్టరు కండ్లను పరీక్ష చేసి అద్దాలు ఇచ్చారు. ఇప్పుడు చూపు మంచిగా కనబడుతున్నది. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వెచ్చించి చూయించుకునే బదులు ఊళ్ళేనే క్యాంపు పెట్టి డాక్టర్లు పరీక్షలు చేస్తుండటంతో వచ్చాను. దిక్కు, దీము లేనోళ్లకు పైసా ఖర్చు లేకుంట మందులు, అద్దాలు ఉచితంగా ఇస్తున్నారు. కండ్లు బాగా కనిపియ్యనోళ్ళకు ఆపరేషన్లు కూడా చేస్తారట. ఆపరేషనులన అవసరమున్నోళ్ల పేర్లు రాసుకుంటున్నారు. ఆపరేషన్లు కూడా గ్రామాలలోనే చేస్తే బాగుంటది. జిల్లా ఆసుపత్రికి వెళ్లాలంటే ఇబ్బంది అవుతది. ప్రభుత్వం ఆలోచించాలి అని అన్నారు.

## -ప్రజల నుంచి విశేష స్పందన

### -డాక్టర్ ఉబ్బు నరసింహ, పిహెచ్సి వైద్యాధికారి వెలిమినేడు

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెలిమినేడు గ్రామంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశాము. ఫిబ్రవరి 13 వరకు 17 రోజులుగా శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. గ్రామంలో మా లక్ష్యం 2450 మంది ఉండగా 2057 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి, 306 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేశాము. అలాగే 191 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలను ఇచ్చేందుకు ఆర్డర్ చేయడం జరిగింది. ఎక్కువగా కాటారాక్ట్ సమస్యలతో 248 మంది, టెరిజీయం సమస్యతో 119 మంది బాధపడుతున్నారు. వీరికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. ఎలాంటి సమస్య లేని వారు 1560 మంది ఉన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో త్వరలో మెడికల్ కాలేజీ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి..)

భువనగిరి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు ఏప్రిల్ నెల మొదటి వారంలో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్లు ప్రారంభిస్తున్నట్లు .. కూల్చే వారిని .. పేల్చే వారిని ప్రజలు అసహించుకుంటూ అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నట్లు తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. గురువారం యాదగిరిగుట్టలో యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని మొదటగా దర్శించుకున్న హరీష్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆలేరు నియోజకవర్గం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆలేరు ఏరియా ఆసుపత్రిను అప్‌గ్రేడ్ చేయడం కోసం కోటి రూపాయలను మంజూరు చేస్తానని, వైద్య రంగంపై సీఎం కేసిఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు వివరించారు. వైద్యంలో తెలంగాణ మూడవ స్థానంలో ఉంటే బీజేపీ అధికారంలో ఉన్న యూపీ చివరి స్థానంలో ఉందన్నారు. త్వరలో యాదాద్రి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తుంటే బిజెపీ నాయకుల గుండెల్లో రైళ్ళు పరిగెదుతున్నాయని, యువతను రెచ్చగొట్టే రాజకీయంగా లబ్దిపొందాలని బిజేపీ కుట్ర చేసునందని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో ప్రతిపక్షాలకు డిపాజిట్లు దక్కవని జోష్యం చెప్పారు. కూల్చటోళ్ళు .. పేల్చేటోళ్ళు తెలంగాణ ప్రజలకు అవసరం లేదని, మేనిఫెస్టోలో పెట్టిని పనులు కూడా చేశామని వివరించారు. రాజకీయాల కోసం కాదు .. భక్తితో ఆలయాలను కేసిఆర్ కడుతున్నారన్నారు. మతం పేరుతో రాజకీయ లబ్ది పొందాలని చూసే నీచ సంస్కృతి బిజేపీదని, తెలంగాణలో తప్ప దేశంలో ఏ రాష్ట్రంలో ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరా లేదన్నారు. త్వరలో యాదాద్రి జిల్లాలో ఏప్రిల్ మొదటి వారంలో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రారంభిబో తున్నామని హరీష్‌రావు అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు మరింత గట్టిగా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రపంచ ముందు దేశ పరువును తీస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. వార్తలు రాశారని, బీబీసీపై కేంద్రం ఐటి దాడులు చేపిస్తుం దన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పథకం ఒక్కటే ప్రజలకు బాకీ ఉన్నమని, సొంత స్థలంలో డబల్‌బెడ్‌రూంను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నిత్యం దాదాపు రూ.50 కోట్లు కరెంటు కొనుగోలు చేస్తున్నట్లు రైతులకు ఉచితంగా అందజేస్తున్నతనట్లు యువత కేసిఆర్ ప్రభుత్వందేనని అన్నారు. భూలోక వైకుంఠంగా యాదాద్రి నిర్మాణాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టినట్లు ఎన్నికల ముందు ఆలయం నిర్మాణంపై ఎలాంటి హామీలు ప్రకటన చేయలేదని గుర్తు చేశారు. యాదాద్రి ఆలయ నిర్మాణంతో దేశంతోనే ప్రత్యేక గుర్తింపుతో పాటు భక్తుల సంఖ్య పెరిగిందని, ప్రాంతం మరింత అభివృద్ధి జరిగిందని హరీష్‌రావు తెలిపారు. సబ్ సెంటర్‌లను పల్లె దవాఖానాలుగా రూపొందిస్తూ డాక్టర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి, సమావేశ అధ్యక్షుడు గొంగిడి మహేందర్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య, యాదవ్, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామ కృష్ణా రెడ్డి, కర్రే వెంకటయ్య, నాగిర్తి రాజిరెడ్డి, గుంటి మధుసూదన్‌రెడ్డి, జాల రామ్‌రెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్, జిల్లా భిక్షపతిగౌడ్, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావును ఘనంగా సన్మానించారు.





# గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్కులో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

బిట్టు యామిని, కొండ కావ్యలు దినసరి కూలీలుగా వెళ్లారు. అదే సమయంలో అదే పరిశ్రమకు కార్మికులను తరలిస్తున్న ప్రైవేటు బస్సు అతి వేగంగా వచ్చి ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఫల్టీ కొట్టిన ఆటోను 20 మీటర్ల మేర లాక్కెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని సన్‌రైస్ ఆస్పత్రికి తరలించగా డాకోజు నాగలక్ష్మీ, వరకాంతం అనసూయ, చిలువేరు ధనలక్ష్మీలు మార్గమధ్యలో మృతి చెందగా, మిగతా క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో దేవరపల్లి శిరీష బ్రెయిన్ డెడ్ కావడంతో మధ్యాహ్నం మృతి చెందింది. క్షతగాత్రుల్లో ఆటో డ్రైవర్ కొండ వెంకటేశంతో పాటు అతడి భార్య కొండ కావ్యలు సైతం తీవ్ర గాయాలకు గురయ్యారు. మార్గమధ్యలో మృతి చెందిన డాకోజు నాగలక్ష్మీ, వరకాంతం అనసూయ, చిలువేరు ధనలక్ష్మీల మృతదేహాలను అక్కడి నుంచి పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంతో నిత్యం రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలు కావడం.. వీరంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ప్రమాద స్థలం వద్ద మృతుల కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు ప్రతి ఒక్కరి కంటనీరు పెట్టించింది. ప్రమాద విషయం తెలువగానే గ్రామంలో ఒక్క సారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. చికిత్స పొందుతున్న ఆస్పత్రికి గ్రామస్తులు మూకుమ్మడిగా తరలి వెళ్లారు.

పార్కు వద్ద ఉద్రిక్తత..

గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్కులో గురువారం జరిగిన ఆటో-ప్రైవేటు బస్సు ఢీకున్న ప్రమాదంలో మృతి చెందిన డి.నాగారం గ్రామానికి చెందిన దేవరపల్లి శిరీష బ్రెయిన్ డెడ్ కావడంతో మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందింది. అనంతరం మృతదేహన్ని అంబులెన్స్‌లో పార్కులోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా, అప్పటికే పోలీసులు బందోబస్తు నిమత్తం పార్కు గేటు వద్ద మోహరించి లోనికి పోకుండా అడ్డుకున్నారు. దీంతో ఒక్క సారిగా పోలీసులకు, గ్రామస్తులు, మృతుల కుటుంబ సభ్యుల మధ్య ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులకు తప్పించుకుని మృతదేహంతో లోనికి వెళ్లి పరిశ్రమ ముందు ఆందోళన చేపట్టారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. పరిస్థితిని అదుపు చేయడం కోసం భారీ ఎత్తున పోలీసు బలగాలను రప్పించుకుని ఎలాంటి ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకోకుండా పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.

# ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ అవుట్సోర్సు ఉద్యోగులని పర్మిట్ చేయాలి : సీఐటీయు

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కస్తూర్బా ఆదర్శ పాఠశాల వివిధ ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్నటువంటి కాంటాక్ట్ ఔట్సోర్సు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో కాంటాక్ట్ ఔట్సోర్స్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకుంటూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారికి పని భద్రత కల్పించాలని



ప్రభుత్వం వారికి హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, వివిధ ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్స్ ఉద్యోగులు సంతోష్‌రెడ్డి, జాన్ పాషా, అమృత, రజియా, రమాదేవి, మధులత, ప్రమీల, సైదులు, శివ, విశ్వం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో సీఎం కేసీఆర్ విఫలం: సంకినేని వెంకటేశ్వరరావు

తుంగతుర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చలేదని అన్నారు. రైతులకు రుణమాఫీ, దళితులకు మూడెకరాల భూమి, పేదవారికి ఇళ్ల పంపిణీ మొదలగు వాటిని విస్మరించాలని ఆరోపించారు. గ్రామాల్లో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సామాన్య పౌరులకు తెలిసే విధంగా కృషి చేయాలన్నారు. కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం అధికార ప్రతినిధి సంకినేని వరుణ్‌రావు, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి కడియం రామ చంద్రయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల అధ్యక్షులు గాజుల మహేందర్, నాయకులు మన్మధరెడ్డి, పేరాల పూలమ్మ, నర్సిరెడ్డి, లక్ష్మీనారాయణ, నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సీఆర్‌పీఎఫ్ మండల కన్వీనర్ వరకాల అంజయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమిటీ సభ్యులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి కమిటీ సభ్యులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు విద్యార్థులకు అన్నానికి తగిన కూరలు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వంటశాల వద్ద పరిశుభ్రత పాటించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖీ మధ్యాహ్న భోజనాల నిర్వహణపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మైలవరపు వెంకన్న, ఎంపీటీసీ, సీఆర్‌ఎఫ్ మండల కమిటీ సభ్యులు జూలకంటి వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి ఒగ్గు సోమన్న, మడ్డి అంజిబాబు, ఒగ్గు ప్రవీణ్, దండెంపల్లి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దైవభక్తితో మనసుకు ప్రశాంతత

## ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

నూతనకల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



దైవభక్తితో మనసుకు ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండడంతో పాటు అందరూ స్నేహభావంతో మెలగాలని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, జెడ్‌పీటీసీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం, ధ్వజారోహణ మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండడంతో పాటు స్నేహ భావంతో మెలగాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచ్ మాతంగి సోమనర్సయ్యరాములు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పరామర్శ

అర్వపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బందెల అర్వపల్లిని గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, నాయకులు బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్‌పై కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానంపై కలెక్టర్‌కు వినతి

చౌటుప్పల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతూ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంతో కలిసి బిఆర్‌ఎస్, బిజెపి, సిపిఎంలకు చెందిన 16 మంది కౌన్సిలర్లు గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి విన వించారు. మొత్తం మున్సిపాలిటీలో 20 వార్డు కౌన్సిలర్లకు గాను సిపిఎంకు చెందిన ముగ్గురు, బిజెపికి చెందిన 8 మంది, బిఆర్‌ఎస్‌కు చెందిన ఆరుగురు కౌన్సిలర్లు నోటీసుపై సంతకం చేయగా, 14 మంది కౌన్సిలర్లతో కలిసి కలెక్టర్‌కు అందజేశారు.

# ప్రాచీన శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురంలోని శ్రీ ప్రాచీన శివాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ ప్రతినిధులు నిర వ్రహించారు. వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి పాలకుర్ల సతీష్, దూసరి శ్రీనివాస్, పల్లె సీతారాంరెడ్డి, పాలకుర్ల గిరి, సుర్కంటి జనార్దన్‌రెడ్డి, దాచేపల్లి ఉమాశంకర్, సూర రాజయ్య, రాములు, రమేష్, లింగస్వామి తదితరులున్నారు.

# ఎల్ఓసి చెక్కు అందజేత

చౌటుప్పల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంకు చెందిన ఎ.భానుకు వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సిఫార్సుతో



సిఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.1.75 లక్షల ఎల్ఓసి చెక్కును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సుర్కంటి నవీన్‌రెడ్డి తదితరులున్నారు.

# పలు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

అర్వపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు తొట్టె లింగయ్య కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ, అర్వపల్లిలోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో తవిటి పరమేష్ కుమారుడి వివాహ వేడుక, అడివెంల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు నోముల వెంకన్న కుమారుడు వివాహ వేడుకల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక, లక్ష్మీ నర్సయ్యయాదవ్, జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బొడ్డ రామలింగయ్య, పంది యుగంధర్, బైరబోయిన రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి సిపిఎం జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశాలు

నల్గొండ టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

సిపిఎం పార్టీ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశాలు నేటి నుండి పట్టణంలోని పెద్దబండ ఎస్‌సిఐ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిలు హాజరవుతారని తెలిపారు. సిపిఎం జిల్లా, మండల కమిటీ సభ్యులు, పూర్తి కాలం కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను వంచిస్తున్నాయి

## మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 16:
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను వంచిస్తున్నాయని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గురువారం సాగర్ నియోజకవర్గంలోని స్వగ్రామం అనుములలో పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అరాచకాలు, మోసాలను ప్రజలకు వివరించేందుకు ఈయాత్ర ఉద్దేశమని, కేంద్రంలో మోదీ, తెలంగాణలో కేసీఆర్ పోలీసుల ద్వారా బెదిరిస్తున్నారని ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి



మాటల సంచులతో కేసీఆర్ గెలుస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, ఏమైందన్నారు. లక్షల ఎకరాలకు సాగునీరు అందించింది నేనే అని అధికారం లేకున్నా మీకు అండగా తోడుగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. అదే విధంగా అనుముల గ్రామంలో ప్రజాశక్తితో చెక్‌డ్యాం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈగ్రామ ప్రజల దీవెనలతోనే రాష్ట్రానికి సేవ చేసే భాగ్యం దక్కిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, కాంగ్రెస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు పిల్లి చంద్రకళఅంజనేయులు, ఎల్లమ్మసైదులు, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, వెంకటయ్య, మైనార్టీ నాయకులు మజహార్ మెయినుద్దీన్, సైదులు, మాజీ జెడ్పీటీసీ యడవల్లి నాగమణి, సాజద్ పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ గంగాభవాని సమేత శ్రీ ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

శాలిగౌరారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త
జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భైరవునిబండ గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ గంగాభవాని సమేత శ్రీ ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. గత 49 సంవత్సరాలుగా భక్తుల కోర్కెలు తీర్చుతూ భక్తుల పాలిట కొంగు బంగారమై అలరారుతుంది. ఆమె తనతో తన పరివార దేవతలను ఇక్కడ సుప్రదిష్టుల చేసుకుని మహాదివ్య క్షేత్రంగా మార్చి వేసింది. ఈ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 17 నుండి 21 వరకు నిర్వహించనున్నారు. గత వైభవాన్ని తెచ్చేలా ఈసారి కూడా అదే రీతిలో జరిపేలా దేవాలయ పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.



మహాశివరాత్రిని పురస్కరించుకుని జరుపుకునే జాతరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుని ఆలయ ప్రాంగణంలో ఉన్న చేతిబావి నీళ్ల తాగుతారు. ఈ నీళ్ల తాగితే సంతానం లేని వాళ్ల సంతానం కలగనున్నట్లు భక్తుల నమ్మకం. అంతే కాకుండా భక్తులు బాటిళ్లలో నీటిని తీసుకెళ్లి తమ ఇండ్లపై, పశువులపై చల్లుకుంటే మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి ఆలయంలో 17న మహాగణపతి పూజ, అఖండ దీపారాధన, మంటపారాధనలు, 18న మహాశివరాత్రి, అగ్నిప్రతిష్ఠ, రుద్రహోమం, రాత్రి 12 గంటలకు ఉమామహేశ్వరస్వామి కళ్యాణం, తెల్లవారుజామున తలంబ్రాలు, 19న చండీహోమం, లలితా సహస్రనామ పారాయణం, ప్రదోషకాల పూజ, 20న నిత్య పూజలు, రుద్రాభిషేకాలు, మంగళహారతి, రేణుక ఎల్లమ్మ కళ్యాణం, సాయంత్రం ఎల్లమ్మకు బోనాల సమర్పణ, హరికథా కాలక్షేపం, అగ్నిగుండాలు, 21న ప్రభ బండ్ల ప్రదర్శనతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని గ్రామ సర్పంచ్ దండ రేణుక అశోక్‌రెడ్డి, ఆలయ కమిటీ ఇంచార్జి చైర్మన్ దండ యాదగిరిరెడ్డి తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలి

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 16:
ఈనెల 21వ తేదీన హాలియాలో నిర్వహించే శ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ 284వ జయంతిని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కేతావత్ బిక్షనాయక్, రమావత్ రవినాయక్‌లు పిలుపునిచ్చారు. గురువారం హాలియాలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం, లంబాడి హక్కుల పోరాట సమతి, గిరిజన సంఘం, ప్రజా సమాఖ్య, గిరిజన, ఉద్యోగుల సంఘాలతో



రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 21వ తేదీన హాలియాలో బంజార భవన్‌కు ప్రభుత్వం ఇచ్చిన రెండు ఎకరాల భూమిలో సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జయంతి కార్యక్రమానికి బంజారా ముద్దుబిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ధనావత్ భాస్కర్‌నాయక్, ప్రవీణ్‌నాయక్, బిక్షానాయక్, రవినాయక్, సక్రునాయక్, దినేష్‌నాయక్, చందునాయక్, నారాయణమ్మ, పద్మ, శంకర్‌నాయక్, లాలు, పాండు, సైదా, రమణ, యాదగిరి, రాము, దత్తు, ముని, రవి, శంకర్, వినోద్, రాజు, రమేష్, పండు, బాలు, మల్లీఖార్జున్, రాజేష్, శివాజీ, సర్దార్, బాలునాయక్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 16:
హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుములలో ఉన్న వార్డుల్లో ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం పర్యటించారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన బోనగిరి సైదులు అనారోగ్యంతో మృతి చెందడంతో పార్థీవ దేహానికి నివాళులర్పించారు. 7వ వార్డుకు చెందిన పిట్టల ఈదయ్య, 8వ వార్డుకు చెందిన కొల్లి సూరయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 7వ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు –



మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ గౌరవ సలహాదారులు వెంపటి శంకరయ్య, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, కమీషనర్ వీరారెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, దోరేపల్లి వెంకన్న, ప్రసాద్‌నాయక్, రావుల లింగయ్య,



సురభి రాంబాబు, జింకల ప్రసాద్, దుర్గారావు, బొడ్డుపల్లి మురళి, సైదాచారి, రావిళ్ల చెన్నయ్య, బందిలి చిన్నసైదులు, కిషన్ సపావత్ హనుమంతు, సపావత్ మోతీలాల్, దుర్గయ్య, ఎర్రయ్య, శ్రీను, జూపల్లి సైదులు, కృష్ణా, గంపల సత్యనారి, ఈదయ్య, సతీష్ పాల్గొన్నారు.

## ఆలయ పున:నిర్మాణ పనులను పరిశీలన

కనగల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త
మండల పరిధిలోని ఎం. గౌరారం గ్రామంలో వేంచేసియున్న ఆంజనేయస్వామి దేవాలయ పున:నిర్మాణ పనులను గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నల్లగొండ మున్సిపల్ కౌన్సిలర్ పిల్లి రామరాజు పరిశీలించారు. ఆలయ పున: నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ పున:నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సులక్షణ శంకర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోరం లేక వీగపోయిన అవిశ్వాస తీర్మానం



మునుగోడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త
మండలంలోని కొంపల్లి గ్రామంలో ఉప సర్పంచ్‌పై తలపెట్టిన అవిశ్వాస తీర్మానం కోరం లేక వీగిపోయింది. గురువారం మండలంలోని కొంపల్లి గ్రామంలో ఆర్డీవో జయరామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయితీలో మొత్తం 10 మంది వార్డు సభ్యులు ఉండగా ఉపసర్పంచ్(9వ వార్డు సభ్యురాలు) మక్కెన జయమ్మపై అవిశ్వాస తీర్మానం నిర్వహించారు. కోరం లేకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో అదే పాలకవర్గాన్ని ఖరారు చేసి ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 10 మంది వార్డుల్లో కేవలం నలుగురు వార్డు సభ్యులు మాత్రమే అవిశ్వాన తీరా ్మనానికి హాజరు కావడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపిడిపివో జానయ్య, ఎంపివో సుమలత, పంచాయితీ కార్యదర్శి వడ్డేపల్లి సైదులు పాల్గొన్నారు.

## బండా ప్రకాష్‌కు అభినందనలు



మునుగోడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త
తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా నియమితులైన బండ ప్రకాష్‌ను న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బీసీ సంఘం సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి అభినందనలు తెలియజేసినట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలర్ స్థాయి నుండి డిప్యూటీ చైర్మన్ పదవిని ఒక బిసి బిడ్డ దక్కించుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూడిద మల్లిఖార్జున్‌యాదవ్, జాజుల లింగంగౌడ్, మదేశ్ రాజేందర్ పాల్గొన్నారు.

## శివాలయంలో కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు

చండూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక శివాలయంలో కౌన్సిలర్ కోడి వెంకన్న , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బూతరాజు దశరథల ఆధ ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చాలని



ఆకాంక్షించారు. ఈ సందర్భ ంగా శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు మోగుదాల వెంకన్న, పున్న సైదులు, భూతరాజు గిరి, అయితగోని మల్లేష్ తదితరులు

## కెజిబివిలో స్వపరిపాలనా దినోత్సవం

మునుగోడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త
స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా శ్వేత, డీఈవోగా శ్రీజ, జేసీఈవోగా శృతి, ఎంఈవోగా స్రవంతి, ప్రత్యేక అధికారిగా బి. శృతి, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు ఒక్కరోజు పాత్రలో వ్యవహరించారు. ఇందులో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. అదే విధంగా 10వ తరగతి, ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినిలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నెలాఖరుకు పట్టణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ





ఫిబ్రవరి 26 నాటికి పట్టణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరా బాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటివెలుగు,పోడుభూములు ప్రభుత్వ జి.ఓ.ల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, తెలంగాణకు హరితహారం, రెండు పడక గదుల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈసంద ర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాల్లో కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై శ్రద్ధ వహించాలని, రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని శిబిరాల వద్ద అవసరమైన చల్లని నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడం వంటి ముందు జాగ్రత్త ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలకు కంటి వెలుగు ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల పంపిణీ జరుగుతుందని, వాటిని సదరు లబ్దిదారులకు అందించిన తరువాత లబ్దిదారుని ఫోటో వెబ్‌సైట్‌లో అప్ లోడ్ చేయాలని సూచించారు. రాష్ట్రంలో జీహెచ్ఎంసీ మినహాయించి పట్టణ ప్రాంతాలలో నిర్మించిన 42,413 రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాల లబ్దిదారులను కేటాయింపు చేయవలసి ఉండగా, ఇప్పటి వరకు 6 వేల 620 మాత్రమే జరిగిందని, ఫిబ్రవరి 26నాటికి పెండింగ్‌లో ఉన్న ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలని సీఎస్ అన్నారు.ప్రభుత్వం అందించిన ప్రోఫార్మా 1 ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమాచారం త్వరితగతిన అందించాలని, అధి కారులు వారి దగ్గర ఉన్న సమాచారం మేరకు నివేదిక తయారు చేయాలని తెలిపారు. పోడు భూముల పట్టాల పంపిణీ కొరకు జిల్లా స్థాయి కమిటీ వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా ఆమోదించాలని సీఎస్ సూచించారు. జిల్లాలో ఆమోదించిన దరఖాస్తుల్లో పట్టాదారు ఫోటో, ఇతర వివరాలు పాలిగాన్ చెక్ చేసి, సరిగ్గా ఉన్న దరఖాస్తులు వెంటనే పట్టా పాస్ పుస్తకాల ముద్రణకు పంపాలని అన్నారు. తెలంగాణకు హరితహారం క్రింద వచ్చే సంవత్సరంలో అవసరమైన మొక్కల పెంపకం నర్సరీలో పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. జిల్లాలో మొక్కలు నాటే స్థలాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ వంటి అంశాలు పక్కాగా జరిగేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, వేసవిని దృష్టిలో పెట్టుకొని మొక్కల సంరక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జీఓ 58 ప్రకారం ఆమోదించిన దరఖాస్తుదారుల పట్టాలను స్థానిక మంత్రి, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో పంపిణీ పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. జి.ఓ 59 పెండింగ్ దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలని, ఫీల్డ్ వెరిఫికేషన్ వంద శాతం పూర్తి కావాలన్నారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ పట్టణ ప్రాంతాలలో డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక చేసి పోర్టల్‌లో అప్లోడ్ పూర్తి చేస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఖుష్బూగుప్తా, భాస్కర్‌రావు లు,డిఎఫ్ఓ రాంబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, గృహ నిర్మాణ పిడి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి చెస్‌పోటీలను ప్రారంభించిన అదనపు కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



జిల్లా యువజన,క్రీడలశాఖ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా స్థాయి మహిళా చెస్ పోటీలను ఇండోర్ స్టేడియం నందు జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చదరంగ పోటీలు మానసిక సంపత్తిని పెంపొందించడానికి ఎంతగానో దోహదపడుతాయని, ఇలాంటి పోటీల్లో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అక్కడ విజయం సాధించి జిల్లాకు మంచిపేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సభాధ్యక్షులుగా ఎం.డి.మక్బూల్ అహ్మద్, కరుణాకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# కన్నులపండువగా ధ్వజస్థంభ ఆరోహణ

నకిరేకల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



పట్టణంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయములో ఈరోజు అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ఆరోహణ జరిగింది. తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ లక్ష రూపాయల విరాళాన్ని గుడి కందించారు. ఈ సందర్భంగా కోలాట బృందా కళాకారులు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు గ్రామస్తులు ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. తాడోజు ఆచారి వెంకటాచారి, నాగార్జునరెడ్డి, ఆలయ చైర్మన్ కంచర్ల బ్రహ్మచారి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండలపార్టీ ప్రధాన కార్యదర్శిగా కారంపూడి

కట్టంగూర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పామనగుండ్లకు చెందిన కారంపూడి సాయికుమార్‌ను నియమిస్తూ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నూకల సుధాకర్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ మండలంలోని నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడానికి పెద్దఎత్తున ప్రజలను సమీకరించి ఉద్య మిస్తామన్నారు. తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమపథకాలను పేదలకు అందకుండా అడ్డుపడుతుందన్నారు. ప్రతి కార్యకర్తతో కలిసి ప్రతి ఇంటింటికి తిరిగి కేంద్రం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహకు, మండలపార్టీ అధ్యక్షులు నూకల సుధాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి వీరేశం సహాయం

నకిరేకల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



నకిరేకల్ పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన రుద్రారపు నాగరాజు అనారోగ్యంతో మృతి చెందడంతో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్‌లో ఆ కుటుంబానికి అన్నివిధాలుగా సహాయ, సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేమవరపు నర్సింహులు, మాచర్ల సైదులు, ఆకుల నాగయ్య, మండల వెంకన్న, తిరందాసు వీరయ్య, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, శేఖర్, పరమేష్, విక్కీ పాల్గొన్నారు.

# బీబీనగర్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జీ ఏర్పాటు చేయాలి

బీబీనగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



బీబీనగర్‌లో బస్ స్టాప్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జీ లేదా పబ్లిక్ అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు అతహార్ ఇటీవల ధర్నా చేయగా, గురువారం జాతీయ రహదారి అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌లు స్థలాని ్న పరిశీలించారు. బ్రిడ్జీ నిర్మాణం కోసం సర్వే నిర్వహించారు. ప్రమాదాల నివారణ కోసం తెలుపు రంగుతో 15 ఇంచుల స్పీడ్ బ్రేకర్లు, నాలుగు వరుసల బారికేడ్స్ ఏర్పాటు చేయాలని అతహార్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటిని అంగీకరించి త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి అధికారులు, స్థానికులు, పార్టీ నాయకులు తదితరులున్నారు.

# యువత క్రీడాకారులుగా ఎదగాలి

డిండి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



యువత క్రీడాకారులుగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని యువజన సంఘాల సమితి నాయకులు వరికుప్పల శేఖర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని తవక్లాపూర్‌లో అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌లో ద్వితీయ బహుమతిగా తాను రూ.12వేలను అందజేస్తానని వెల్లడించారు. క్రీడల ద్వారా శారీరక ఉల్లాసంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకటేష్‌తోపాటు వి.వెంకటేష్, కొర్ర కిషన్‌నాయక్, వి.మొగులాల్, వి.నరేష్, వి.రాజు, డి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులకై ధరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ నల్గొండ జిల్లాలో ఉన్నటువంటి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, దేవరకొండ యందు డిగ్రీ లెక్చరర్ పొలిటికల్ సైన్స్, హిస్టరీల యందు ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు పార్ట్‌టైం (గెస్టు) ఉద్యోగమునకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు గిరిజన రీజనల్ కో.ఆర్డినేటర్ ప్రాంతీయ సమన్వయాధికారి కే.లక్ష్మయ్య గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు ప్రాంతీయ సమన్వయాధికారి కార్యాలయం నందు ధరఖాస్తు ఫారం పొంది అర్హతల ధృవీకరణ పత్రములు, జిరాక్స్ ప్రతులతో ఈ నెల 17 నుండి 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ ప్రాంతీయ సమన్వయాధికారి నల్గొండ కార్యాలయంనకు సమర్పించాలని తెలిపారు. డెమో, ఇంటర్వ్యూ తేదీ 2 నెల 25వ తేదీ ఉదయం 11 గంటల నుండి ప్రాంతీయ సమన్వయాదికారి కార్యాలయం నందు నిర్వహించబడునని, అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీ డిగ్రీ నందు కనీసం 55 శాతం పీహెచ్‌డీ /నెట్/సెట్ మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్న మహిళా అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఒకే రకమైన సబ్జెక్టు నందు ఇద్దరికి సమాన మార్కులు వచ్చినట్లు అయితే అట్టి సబ్జెక్టు నందు గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు.

# రాముల వారి కళ్యాణం ఒడి బియ్యం తయారీ

చిట్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

శ్రీ రామనవమి రోజు భద్రాచలంలో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో ఉపయోగించే తలంబ్రాల బియ్యంలో కొన్నింటిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చిట్యాలలో తయారు చేశారు. గురువారం స్థానిక శివాలయంలో సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళలు వడ్లను చేతితో వలిచి తలంబ్రాలు తయారు చేశారు. అనంతరం వాటికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఆ బియ్యాన్ని భద్రాచలం పంపించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ తలంబ్రాల బియ్యాన్ని భద్రాచలంలో రాములవారి కళ్యాణానికి ఉపయోగించే బియ్యంతో కలిపి సీతారాములకు కళ్యాణ ఒడిబియ్యంగా ఉపయోగిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తేరటపల్లి హనుమంతు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వాస విద్యాసాగర్, బెలిదే నర్స, జిల్లా కార్యదర్శులు రంగా వెంకటేశ్వర్లు, బాదం భిక్షపతి, మండల యువజన సంఘం అధ్యక్షుడు కలకుంట్ల రవి, పోలా నవీన్, వాసవి క్లబ్ మహిళా అధ్యక్ష, కార్యదర్శులు వనమా హైమా అరుంధతి, వనమా మౌనిక, కోశాధికారి పోలా సరిత, కనకదుర్గ డైరెక్టర్ బుద్ధా విమల, శీలా అనిత, శివకోటి లలిత, నాంపల్లి శారద, పోలా సరోజ, నాంపల్లి యామిని, బూర్గు ఉష, పొద్దుటూరి కరుణ, కొత్తూరు మంజుల, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత పాఠశాలలో విజ్ఞానోత్సవం

మునగాల, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విజ్ఞానోత్సవాన్ని జన విజ్ఞాన వేదిక, జిల్లా సైన్స్ కమిటీ, సర్వేజనా ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ డాక్టర్ జూలూరి గౌరీశంకర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, రిటైర్డ్ కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌లు డాక్టర్ అందె సత్యం, అర్వపల్లి శంకర్‌లు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుమారు 100కు పైగా ప్రాజెక్టులు ప్రదర్శించారు. సుమారు 1000 మంది విద్యార్థులు, 100 మంది ఉపాధ్యాయులు సందర్శించి వైజ్ఞానిక విషయాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, జెవివి జిల్లా అధ్యక్షుడు గోళ్లమూడి రమేష్‌బాబు, దయానంద్, గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఎస్ఎంసి చైర్మన్ సైదులు, సీనియర్ పాత్రికేయులు గంధం బంగారు, జాఫర్, ఎంఎల్ఎన్‌రెడ్డి, ఆజాంబాబా, ఒరుగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)



ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయ 11వ వార్షికోత్సవంలో పాల్గొని ఆమె స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కన్నుల పండుగగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం జరిపారు. అనంతరం ఆలయ కమిటీని సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పాముల మస్తాన్, పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, ఎంపిటిసి బాలకృష్ణ, అంజిరెడ్డి, కోటిరెడ్డి, వెంకటరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గోండ్రియాల పిఎసిఎస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

అనంతగిరి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని గోండ్రియాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ నెలకుర్తి ఉషారాణిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని సంఘంలోని 10 మంది డైరెక్టర్లు జిల్లా సహకార సంఘ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. సొసైటీలో 13 మంది డైరెక్టర్లు ఉండగా 10 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానాన్ని కోరుతూ ఫిర్యాదు చేశారు. చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, రైతులకు ఎరువులను సకాలంలో అందించకపోవడం, ధాన్యం కొనుగోలులో అవకతవకలు పాల్పడడమే కాకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. భవిష్యత్‌లో సొసైటీకి, సొసైటీని నమ్ముకున్న రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని వినతిపత్రం అందజేశారు.

## కంటి వెలుగుకు ప్రజల నుండి విశేష స్పందన

కోదాడ టౌన్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ కోట మధు అన్నారు. గురువారం 22వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని కంటి వెలుగు ప్రోగ్రాం ఇంచార్జి వేణుగోపాల్, కంటి వెలుగు పరీక్ష శిబిర వైద్యాధికారి వీరేంద్రనాద్, సాంబశివరావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి అంధకారం అలుముకున్న పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రయత్నిస్తుందని కొనియాడారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా రంగుల ప్రపంచాన్ని చూడలేని నిరుపేదలకు ఒక వరమని దీనిని సద్వినియోగం చేసుకుని ప్రపంచాన్ని చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రూపవతి, ధనమ్మ, ఇందిర, లింగమ్మ, బి ంధు, మధు, బొర్రా వంశీ, సత్యం, బంగారు కరుణాకర్, వెంకట్రావ్, వెంకన్న, సుధాకర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతం కోసం సహకరిస్తా

చిట్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతుగా పూర్తి సహకారం అందజేస్తానని బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నందున వారికి స్నాక్స్ కోసం రూ. 5 వేలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి రూ.10,016 ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ, బిజెపి నాయకులు పల్లపు బుద్ధుడు, కూరెళ్ల శ్రీనివాస్, మాస శ్రీనివాస్, జిట్టా కృష్ణ, పల్లె వెంకన్నగౌడ్, కోళ్ల స్వామి, జిట్ట విష్ణు, గోశిక వెంకన్న, ఉపాధ్యాయులు రాధిక, రేవతి, కవిత, మంజుల, ఇందిర, సైదులు, రవీందర్‌లు ఉన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

చిట్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)



మండలానికి చెందిన గంజి రామ్మూర్తి కూతురి వివాహ కార్యక్రమానికి హాజరై భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దైద రవీందర్, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ జమండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి, జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్, గోధుమగడ్డ పద్మ జలంధర్‌రెడ్డి, రెముడాల లింగస్వామి, నాయకులు జంపాల వెంకన్న, వెంకన్నగౌడ్, అంజన్‌కుమార్, పందిరి సతీష్, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ధరఖాస్తుల ఆహ్వానం

చిట్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇండ్లు లేని వారు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం నేటి నుండి ఈ నెల 23వ తేదీ వరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవచ్చని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ధరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జతపరచాలని తెలిపారు. రేషన్ కార్డు లేని వారు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సొంత ఇల్లు లేని వారు వినియోగించుకోవాలని కోరారు.

## వంద పడకల ఆసుపత్రిగా చేయాలని వినతి

రామన్నపేట, ఫిబ్రవరి16 (ప్రభాతవార్త)

రామన్నపేట ఏరియా ఆసుపత్రిని వెంటనే వంద పడకల హాస్పిటల్‌గా చేసి నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం స్థానిక ఎం.పి.టీ.సి వనం హర్షిణిచంద్రశేఖర్ రాష్ట్ర వైద్యవిధాన పరిషత్తు కమీషనర్ డాక్టర్ అజయ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీల్లో భాగంగా కమీసనర్ రావడంతో ఆయనకు ఎం.పి.టీ.సి వినతిని అందించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఆసుపత్రిలో పెండింగ్‌లో ఉన్న డాక్టర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సానుకూలంగా స్పందించిన కమీషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపగోని సహదేవ్, చల్లా సుధీర్, అబ్దుల్ ఆరీఫ్, మార్కొండేయ తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతికతతో విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టాలి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతతో విద్యార్థుల ప్రతిభకు పదునను పెట్టడంతో పాటు వారిలో వినూత్నమైన ఆవిష్కరణలు చేసే మేధాశక్తిని కూడా పెంపొందించాలని వీరికి ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా ఉండి ప్రభుత్వ పాఠశాలలను కూడా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నిలపాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ ఆన్‌లైన్ ప్రోగ్రాంలో పాల్గొని ప్రగతి సాధించిన సుమారు 12 మంది విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేశారు. వారికి మార్గదర్శకులుగా ఉండి ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు మారోజు ఉమను ఆయన అభినందించి మాట్లాడారు. విద్యార్థులు సైన్స్ ప్రోగ్రాంలలో విధిగా పాల్గొనేలా చూసి వారు పాఠశాలకు అదే విధంగా వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాలలోని సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ రూం, తరగతి గదుల నిర్వహణను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారయ్య,



గ్రామ సర్పంచ్ ఈద మాధవి నర్సింహ్మా, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రచార కార్యదర్శి భాషపాక రవికుమార్, దెంకెల సత్తయ్యలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నిర్మాణం చేసిన గదులను పరిశీలించారు.

## రోడ్డు విస్తరణ పనులు వేగవంతం..

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో మునుగోడు రోడ్డు నుండి కామినేని వరకు గల రహదారి రోడ్డు విస్తరణ మరియు సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతంగా జరుగుతున్నందున రోడ్లపై ఉన్న చిరువ్యాపారులు ఖాళీ చేసి తమ దుకాణాలను మరో చోటుకి మార్చుకునేందుకు చర్యలు చేపట్టాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పట్టణ కేంద్రంలోని చిరు వ్యాపారులతో అన్నారు. గురువారం నార్కట్‌పల్లి బస్టాండ్ ఆవరణలో మార్నింగ్ వాక్ కు వెళ్ళి వస్తుండగా అక్కడి చిరువ్యాపారులతో ఆయన మాట్లాడారు. సర్వే పనులు పూర్తయినందున విస్తరణ పనులు త్వరితగతిన చేపడతారని, అప్పటికప్పుడు ఖాళీ చేస్తే జీవనోపాధికి కూడా ఇబ్బంది అవుతుంది కాబట్టి ఇప్పటినుండే ప్రత్యామ్నాయం చూసుకోవాలని ఆయన వారికి సూచించారు.

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న రేగట్టె, చిరుమర్తి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జినుకల కార్తిక్ యాదవ్ నివాసంలో జరిగిన శ్రీశ్రీశ్రీ జమదగ్ని రేణుకా ఎల్లమ్మ తల్లి పండుగకు హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ . కార్తిక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిటిసి 1 దుబ్బాక పావని శ్రీధర్, ఎంపిటిసి 2 పుల్లెంల ముత్తయ్య, మార్కెట్ డైరెక్టర్ బొబ్బలి మల్లేష్, టిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని మసీదు వెనుక భాగంలోని మాండ్ర రోడ్లో మండల పరిషత్ నిధులతో చేపడుతున్న డ్రైనేజి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్నామని, మతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలని, ప్రశాంత వాతావరణంలో గడుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, మసీదు సర్దార్ షబ్బీర్, ఆసిఫ్ అలీ, యాసిన్ ఖాన్, ఇస్మాయిల్, నజీర్, జాన్ మొహమ్మద్, కలీం, కరీంఖాన్, ఆసిఫ్ , సమీర్, ఫైసల్, ఆశ్రార్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కొనసాగిన దేహదారుఢ్య పరీక్షలు

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ దేహదారుఢ్య పరీక్షలను జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి పి. శబరీష్ పర్యవేక్షణలో నిర్వహించారు. రెండవ రోజు గురువారం నిర్వహించిన పరీక్షలో 1012 మందికి అభ్యర్థులకు గాను 797 మంది హాజరు కాగా వీరిలో 327 మంది దేహదారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. 215 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి పారదర్శకంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినట్లు తెలిపారు. గ్రౌండ్‌లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఉర్సు ఉత్సవాలు హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకలు

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

ఉర్సు ఉత్సవాలు హిందు ముస్లింల ఐక్యతకు ప్రతీకలని వివిధ పార్టీలకు చెందిన నాయకులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో గల ప్రసిద్ధిగాంచిన హజరత్ ఖాజా గరీబున్ నవాజ్ 73వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. మొదటి రోజు ఉత్సవాల్లో భాగంగా అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల నడుమ అన్ని పార్టీలకు చెందిన నాయకులు గంధమును శిరస్సును ధరించి మేళతాలాలతో ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని ఇటువంటి ఉత్సవాలు ప్రజల్లో ఐకమత్యాన్ని చాటి చెబుతాయన్నారు. హజరత్ ఖాజా గరీబున్ నవాజ్ దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార సీతయ్య, నాయకులు



వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు, మదార్, కర్రి సుబ్బారావు, రహీం, నకిరేకంటి జగన్, పాలూరి సత్యనారాయణ, ఏపూరి రాజు, దర్గా ముజావర్ ఖాజా, బాజాన్, హమీర్, సోహెల్, రఫీ, ఖాజాభాయ్, బచ్చు అశోక్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు బొడ్రాయి విగ్రహాలు మూల స్తంభాలు

*శాలిగౌరారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

గ్రామాలకు బొడ్రాయి విగ్రహాలు మూలస్తంభాలుగా పిలుస్తారని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామంలో శ్రీ మహాదేవ దేవాలయంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొడ్రాయి గ్రామాలకు మూల స్తంభాలుగా నిలుస్తాయని వివరించారు. ప్రతి గ్రామంలో బొడ్రాయి ఊరి మధ్యలో ఉంటూ గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతుందన్నారు. అలాంటి బొడ్రాయి గ్రామంలో తప్పనిసరిగా పూర్వ కాలం నుండి ఉంటుందన్నారు. అనంతరం ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజకీయాలు మాట్లాడినందుకు బిఆర్ఎస్ నాయకులు వ్యతిరేకించారు. కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లి సైదులు, ఉపసర్పంచ్ కేశరాజుపల్లి సునీత రామచంద్ర, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, కట్ట వెంకట్‌రెడ్డి, కందుల అనిత తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి ఆలయానికి ఆర్థిక విరాళం

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



పట్టణ కేంద్రంలోని పాతబస్తీ ఒకటవ నెంబర్ విగ్రహం వద్ద గల శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో బిజెపి నాయకులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి - సాహిత్య దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ నిర్మాణ పనులకు గాను రూ. 11,11,116లు ఆర్ఎస్ఎస్ సంఘ పెద్దలు గార్లపాటి వెంకటయ్య, ఇటికాల కృష్ణయ్య, సూరిగిళ్ల యాదగిరిల సమక్షంలో దేవాలయ నిర్మాణానికి ఇచ్చేందుకు వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, కస్పరాజు వెంకన్న, బాకి నర్సింహ, ఆవుల మధు, గడ్డం మహేష్, అక్కెనపల్లి బలరాం, నరాల శంకర్, రావిరాల కాశమ్మ, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అతిథి గృహంలో నేటి నుండి కంటి వెలుగు శిబిరం

*చండూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

స్థానిక మున్సిపాలిటీ అతిథి గృహంలో నేటి నుండి 22వ తేదీ వరకు కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు ప్రజలకు కంటి పరీక్షలు చేయనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. అదే విధంగా 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు 9వ వార్డు ప్రజలకు కంటి పరీక్షలు చేయనున్నారు. ప్రజలందరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రముఖ శైవ క్షేత్రం సోమప్ప..

- మొక్కుకుంటే చాలు కోరిక నెరవేరినట్లే
- మహా శివరాత్రి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు
- ఈనెల 16 నుండి 20 వరకు సోమప్ప జాతర

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

కాకతీయరెడ్డి రాజులచే పూజలందుకున్న నేరేడుచర్ల మండలంలోని సోమప్ప దేవాలయం ప్రముఖ శైవక్షేత్రంగా భాసిల్లుతుంది. సోమప్ప ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 20 వరకు మహా శివరాత్రి సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నేరేడుచర్ల మండలంనుండే కాక ఉమ్మడి నల్ల గొండ జిల్లావ్యాప్తంగా ఈ ఉత్స వాలకు వేలాది సంఖ్యలో భక్తులు హాజరవుతారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 16న సుప్రభాతం, ఏకాదశపూర్వకరుద్రాభిషేకం. మహానైవేద్యం, నీరాజన మంత్రపుష్పములు, 17న సుప్రభా తం, సహస్రలింగార్చన, రుద్రాభిషేకం, నవగ్రహహోమం, మహానైవేద్యం, నీరాజనమంత్రపుష్పం,18న సుప్రభాతం, మహన్యాసపూర్వక ప్రత్యేక ఏకాదశ అభిషేకం. రా త్రి సోమేశ్వరస్వామివారి దివ్య కళ్యాణ మహోత్స వం నిర్వ హించడానికి ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.



### సోమప్ప ఆలయ చరిత్ర..

సోమప్ప దేవాలయంలో ఉన్న ఈ స్వామికి భృగు మాలికా సోమేశ్వరుడు అనే పేరు కూడా ఉంది. పూర్వీకుల కథనం ప్రకారం భృగుడు అంటే శు క్రాచార్యుడు. మూడు లోకాలలో రుషులు సమావేశమై బ్రహ్మ, విష్ణు, శివుడులలోఎవరు గొప్ప అని చర్చించుకొని రుషులందరు కలిసి నిర్ణయించే అధికారం శుక్రాచార్యుడికి అప్పగించారు. శు క్రాచార్యుడు, బ్రహ్మ శంకరుడిని పరీక్షించడానికి వెళ్లగా ఆయనను గమనించలేదు. దీంతో ఆగ్రహించిన శుక్రాచార్యుడు బ్రహ్మను పూజలకు నోచుకోదని, శంకరుడిని శివలింగంగా పూజలు జరుపుకుంటారని శపించారు. విష్ణువు శుక్రాచార్యు డిని గమనించినప్పటికీ గమనించనట్లు నటించగా లక్ష్మిదేవి ఆయన వక్షస్థలం మీద ఉండగా శుక్రాచార్యుడు ఆయన ను వక్షస్థలం మీద తన్నినట్లు పురాణాలు చెపుతున్నాయి. అపుడు విష్ణువు శుక్రాచార్యుని వద్దకు వచ్చి తనను తాకిన పాదాలు ఎంత నొప్పి పుట్టాయోనని ఆయన పాదాలు ఒత్తుతూ శుక్రాచార్యుడి పాదాలకు ఉన్న మూడవ కన్నును ఒ త్తగా శుక్రాచారు ్యడిలో ఉన్న అహం తొలిగిపోయి తాను శపించి చేసిన తప్పులను గమనించి జపమాలతో లోక సం చారం చేస్తుండగా జపమాల జారి నేలమీద పడింది. ఈ జపమాలను ఆకర్షించిన ఆ భూమిని అత్యంత పవిత్ర స్థలంగా భావించి



తనకు ఇష్టదైవమైన శివునికి లింగ రూపంలో ప్రతిష్టింపజేశాడని అందుకే ఈ స్వామికి భృగుమాలిక సోమేశ్వరుడు అనే పేరు వచ్చిందని చెపుతారు. ఈ దేవాలయానికి మరో ప్రత్యేకత కూడా ఉంది. శివుని ఆరాధన రూపమైన ఈ లింగాలు ఈ ఆలయంలో మూడు ఉన్నాయి. అవి గర్భగుడికి ఎదురుగా ఉనా ్నయి. ఆరుబయట ఒక లింగం ఉంది. భృగుమహర్షి ఇక్కడ శివరూపాన్ని ప్రతిష్టించడం కోసం కాశీ నుండి పవిత్ర లింగాన్ని తెప్పించాలని అక్కడకు మనుషులను పంపాడు. ప్రతిష్ట సమయానికి కాశీ నుండి రావలసిన శివలింగం అందకపోవడం ముహుర్త కాలం దాటడం ఇష్టంలేని మహర్షి వంటకాలలో బ్రాహ్మణ సంతర్పణ కోసం వినియోగించిన గోధుమ పిండిని శివలింగ రూపంలో గర్భగుడిలో ప్రతిష్టించడం వలన ఈ శివలింగం తెల్లగా ఉందని చెపుతారు. ఇంతలో కాశీ ను ండి శివలింగం రావడంతో దీనిని గర్భగుడికి ఎదురుగా ప్రతిష్టించారని పూర్వీకులు చెపుతారు.

### చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు చేపట్టిన అభివృద్ధి పనులతో పూర్వ వైభవం..




గతంలో సోమప్ప దేవాలయంలో శివరాత్రి మహా ఉత్స వాలు సుమారు 40 రోజులపాటు జరిగేవని స్థానికులు చెపుతారు. అయితే దేదీప్యమానంగా నిత్యం పూజలతో వెలుగొందిన దేవాలయం కొంతకాలం ఆదరణకు నోచుకోలేదు. నేరేడుచర్ల, మిర్యాల గూడ పరిసర ప్రాంతాల దాతల చేయూతతో తిరిగి వెలుగులోకి వచ్చింది. దీనికితోడు ప్రస్తుతం దేవాలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి,ప్ర జాప్రతినిధులు, రాజకీయ నాయకుల సహకారంతో సుమారు రూ.40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులతో పూర్వ వైభవం చేకూరింది. సుమారు రూ.12 లక్షలతో ఆలయ ఆవరణలో నాలుగు షెడ్ల నిర్మాణం, రూ.6 లక్షలతో ఆలయ ఆవరణ సిసి ఫ్లోరింగ్ నిర్మాణం, రూ.4లక్షలతో వాహనాల పార్కింగ్ కోసం 15 గుంటల స్థలంను ఏర్పాటు చేయడం, సౌకర్యాలు కల్పించడం, రూ.3లక్షలతో బూర్గులతండానుండి సోమప్ప దేవాలయం వరకు రోడ్డును మట్టితో పూడ్చి వేయించడం, ప్రస్తుతం ఆలయం నుండి సోమారం రోడ్డు వరకు ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో మట్టి పూడ్చే పనులు చేయిస్తున్నారు. అంతేగాకుండా ప్రస్తుతం ఈ సంవత్స రం కూడా మహా శివరాత్రి ఉత్స వాలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, లయన్స్‌క్లబ్‌ల సహకారంతో మహా శివరాత్రి జాతరకు సర్వసిద్ధం చేశారు.

# ముగిసిన శ్రీ లింగ బస్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## శక్తి శ్రద్దలతో స్వామి వారి అగ్ని గుండాల ప్రవేశం, రథోత్సవం

*బీబీనగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లింగ బస్వేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలు మూడు రోజుల పాటు ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్‌ల ఆద్వర్యంలో అంగరంగ వైబవంగా నిర్వహించారు. బుధవారం రాత్రి స్వామి వారి అగ్ని గుండాల ప్రవేశం కోసం ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంతకు ముందు బ్రహ్మోత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బస్వారెడ్డి, సర్పంచు గణేష్, సిఐ వెంటకయ్య, ఎస్ఐ సైదులు బహుమతులను అందజేశారు.



ఈనంతరం భిక్షు నాయక్ ఆద్వర్యంలో ఆర్కెస్ట్రా కార్యక్రమం నిర్వహించారు. గురువారం తెల్లవారు జామున లింగ బసవేశ్వర స్వామి అగ్ని గుండా ప్రవేశం కోసం అర్చకులు, ఆలయ పూజారులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి పల్లకిలో ఊరేగింపుగా అగ్ని గుండా ప్రవేశం నిర్వహించారు. భక్తులు వేల సంఖ్యలో పాల్గొనడంతో ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలీసులు బారీకేట్లను ఏర్పాటు చేశారు. అగ్ని గుండా ప్రవేశం చేసి స్వామి వారు ఆలయంలోకి వెళ్లి పోవడంతో భక్తులు వందల సంఖ్యలో అగ్ని గుండా ప్రవేశం చేశారు. స్వామి వారి రథోత్స వం దేవాలయం నుంచి బయలుదేరి గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ దేవాలయంకు చేరుకోవడంతో బ్రహ్మోత్స వాలు ముగిసినవి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బస్వారెడ్డి మాట్లాడుతూ శ్రీ లింగ బస్వేశ్వర ఆస్వామి బ్రహ్మోత్స వాలు గత మూడు రోజులుగా వైభవంగా జరిగాయి. అందుకు సహకరించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, పోలీసు శాఖ, వివిధ శాఖల అధికారుల సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్రహ్మోత్స వాలు పూర్తి చేసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఇండోర్ స్టేడియం స్థలాన్ని సమగ్ర సర్వే జరపాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సర్వే నెం. 171లో ఇండోర్ స్టేడియంకు కేటాయించిన ప్రభుత్వ స్థలంపై సమగ్ర సర్వే జరిపి మంజూరు అయిన రూ.50 లక్షలతో త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని కోరుతూ గురువారం స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆర్డిఓ, తహాశీల్దార్లకు వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం సదరు సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమి 3-20 ఎకరాల భూమిని స్టేడియం నిర్మాణం కోసం కేటాయించి నిధులు సైతం మంజూరు చేసిందన్నారు. కొంత మంది స్టేడియం నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని ఖబ్జా చేస్తూ అన్యాక్రాంతానికి గురౌతుందని, సత్వరం సర్వే చేపట్టి మంజూరు అయిన నిధులతో స్టేడియం నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు చింతల తిరుమల్‌రెడ్డి, జి.పాండు, తోర్పునూరి పరమేష్, టి.మల్లేశంగౌడ్, వి.రాజు, బత్తుల శంకరయ్య, అమరేందర్‌రెడ్డి, నిమ్మల మల్లారెడ్డి, అంజయ్య, లింగస్వామి, మహేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయాలు

*బీబీనగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

మహా శివరాత్రి పర్వదినానికి పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఉన్న పలు ఆలయాలను ఆయా దేవాస్థానం కమిటీల ఆద్వర్యంలో ముస్తాబు చేశారు. మహా శివరాత్రి ఉత్స వాల్లో భాగంగానే బీబీనగర్ మండలం మహదేవపురంలోని అక్కన్న మాదన్నలచే నిర్మించబడిన రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి, ఉమామహేశ్వర స్వామి ఆలయాలను బ్రహ్మోత్స వాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, సర్పంచు దేవరకొండ వేణుగోపాల్‌లు తెలిపారు. మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఈ నెల 17 నుంచి 20 వ తేదీ వరకు ఉత్స వాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 17న ఉదయం గణపతి పూజ స్వస్తి వాచనము, అంకురార్పణ, దీపారాధనతో ఉత్స వాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్స వాలకు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఉత్స వాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. 18న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ ఉమామహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైబవంగా నిర్వహించనున్నారు. 19న శ్రీ వేణుగోపాల స్వామి తిరుకల్ కల్యాణ మహోత్స వం నిర్వహించనున్నారు. 20న ఉదయం శ్రీ వేణుగోపాల స్వామి రథోత్స వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్స వాల సందర్భంగా భజన కార్యరకమాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





# వాహనదారులు సత్వరమే పన్నులు చెల్లించాలి

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



జిల్లాలోని రవాణా వాహన యజమానులు సత్వరమే పన్నులు చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి తెలిపారు. జిల్లాలో 11193 వాహనాలకు సంబంధించి రూ. 11 కోట్లు పన్ను లు బకాయి ఉన్నా యన్నారు. పన్ను చెల్లించని వాహ నాలు తనిఖీలో పట్టుబడినచో సదరు వాహనాలకు 200 శాతం అధిక రుసుము చెల్లించాలనానరు. అనగా మొత్తం 300 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. వాహనదారులు ఈ సేవా, మీ సేవా సెంటర్‌లలో పన్నులు చెల్లించాలన్నారు.

# మేళ్ళచెరువు జాతరలో పరిశుభ్రతకు 250మంది పారిశుద్ధ్య సిబ్బంది ఏర్పాటు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మహా శివరా త్రి శివపార్వతులకళ్యాణ మహోత ్సవ బ్రహ్మోత్సవాల కార్యక్రమాల ఏర్పాట్లను గురువారం ఎంపిడివో మహ మ్మద్ ఇసాక్‌హుస్సేన్, ఇర్ల నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు రోజుల తిరునాళ్ల జాతరలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని 250 మంది పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. కూ య్లైన్లు, ఎద్దుల పందెములు, రైతు సంబరాలు నిర్వహించే ప్రదేశం, రాష్ట్ర స్థాయి ఆటల పోటీల ఏర్పాటు, దుకాణములఏర్పాట్లు, మంచినీటి కేంద్రాల ఏర్పాట్లు, ఉచిత వైద్యశిబిరం ఏర్పాట్లు, వాహన పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ సిబ్బంది శ్రద్ధతో సేవలందించాలి ..ఆలయ ప్రాంగణంలో ఏరా ్పట్లను పరిశీలించిన తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, గార్లపాటి వాసుదేవరావులు మా ట్లాడుతూ అన్ని శాఖల ప్రభుత్వ సిబ్బంది, సిమెంట్ పరిశ్రమల అధికారులు, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, జాత ర కమిటీల సభ్యులు,



స్వచ్ఛంద సేవాసంస్థలు, గ్రామపెద్దలు ఐదు రోజుల జాతరకు వచ్చే లక్షలాదిమంది భక్తుల కు శ్రద్ధగా సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి కొట్టె పద ్మసైదేశ్వరరావు, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, వజ్రా వెంకటరెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర ్మ, శివవిష్ణువర్ధనశర ్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

# అతివేగం ప్రమాదకరం ..
## - మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బాబు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ ఆవరణలో గురువారం జరిగిన 34వ జాతీయ రోడ్డు భద్రతా వారో త్సవాల కార్యక్రమాలలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాచకొండ బాబు మాట్లాడుతూ అతివేగంగా వాహనముల ను నడపడమే ప్రమాదాలకు ముఖ్య కారణమని అన్నారు. వాహనాలను డ్రైవింగ్ చేసే సమయాలలో మద్యం సేవి ంచడం ప్రమాదకరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు తోలిన వారిపై, చిన్న వయసు గల వారికి, వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలుంటాయని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను వివరించారు. ఈ కార్య క్రమాలలో పా ్లంట్ హెడ్ శ్రీనివాసరావు, సేఫ్టీ డిజిఎం సూర ్యనారాయణ, ఉద్యోగులు, కార్మికులు పాల్గ్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా: ఐలయ్య

ఆలేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

కొలనుపాక గ్రామంలోని 13 ఎకరాల 38 గుంటల వక్స్ బోర్డ్ భూములను రక్షించాలని ఆవాజ్, మండల కమిటీ అఖిలపక్షం ఆద్వర్యంలో నిరసన చేపట్టారు. గురువారం పట్టణ కేంద్రంలో స్థానిక తాహశీల్దార్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ బి. రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కోట్లాది రూపాయల వక్స్ బోర్డ్ భూములు అన్యాక్రాంతం అయిపోతున్నప్పటికీ వాటిని రక్షించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని దీని ఆసరా చేసుకొని మండలంలో అనేక చోట్ల కబ్జాదారులు పెట్రేగిపోతున్నారని, కొలనుపాక భూములను సంబంధించిన హైకోర్టు తీర్పుఉన్నప్పటికీ ఆ తీర్పును అమలు చేయడం కోసం అధికారులు తాత్సారం చేస్తున్నారని సమయాన్ని పొడిగించుకుంటూ అధికారులు కబ్జాదారులు కలిసి అడిందే ఆట పాడిందే పాటగా నడుస్తుందని ఇప్పటికైనా కొలను పాక వక్స్ బోర్డ్ భూములకు సంబంధించిన సమస్యను



వెంటనే పరిష్కరించలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఏంఏ ఇక్బాల్ సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్ల కార్యదర్శి రాచకొండ జనార్దన్ సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెక్క వెంకటేష్, సీపీఐ సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కల్లెపు అడువయ్య ఆవాజ్ జిల్లా నాయకులు ఎండి లతీఫ్, కాంగ్రెస్ అద్యక్షులు ఏంఏ ఏజాజ్, అఖిలపక్ష కోకన్వీనర్ ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం

మేళ్ళచెరువు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను గురువారం జలశక్తి అభియాన్ కేంద్ర బృందం సభ ్యలు హేమ ఆదిత్య, యాదయ్య వివిధ అభివృద్ధి కార ్యక్రమాలను పరిశీలించారు. ముఖ్యంగా పల్లె ప్రకృతి వనాలు,హరితహారం కార ్యక్రమాలు, నీటిట్యాంక్‌లు, మంచినీటి సరఫరా, మురికి కాలువల నిరా ్మణములు, పురవీధుల పరిశుభ్రత, వైకుంఠదామాలు ఇంకా అనేక అభివృద్ధి కా ర్య క్రమాలను పరిశీలించి అభివృద్ధి పట్ల, ప్రభుత్వ సంక్షేమ నిధుల వాడకం పట్ల అభివృద్ధి కార్య క్రమాలకు మై హోం ఇండస్ట్రీయస్‌వారి సహకారం పట్ల సంతృప్తిని వ్యక్తం చే శారు. ఈ కా ర్యక్రమాలలో మై హోం అధికారులు శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, వెంకట రత్నంతోపాటు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి: శ్రీనివాస్‌గౌడ్

ఆలేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో 11వేల శక్తి కేంద్రాల ప్రజాగోష బీజేపీ భరోసా కార్నర్‌లో మీటింగ్ 177,183,184,185 బూతుల శక్తి కేంద్రాల ఇంచార్జి పత్తి రాములు, తునికి దశరథ ఆధ్వర్యంలో ముందుగా ఎస్‌సీ కాలనీ నుండి పోచమ్మ గుడి వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ముఖ్యఅతిథిగా వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్





హాజరై సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తూ రాష్ట్ర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, బూత్ అద్యక్షులు ఎగ్గిడి సిద్దులు, మంత్రి బాస్కర్, నంద గంగేష్, కల్లెం రాజు, పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్, ఐలి సందీప్, బోట్ల సంపత్, కంతుల శంకర్, బందెల సుభాష్, పెరపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా: ఐలయ్య

ఆలేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం యాదగిరిగుట్ట ఐలయ్య నివాసంలో ఆలేరు మండల శర్బనాపురం గ్రామశాఖ అధ్యక్షులు బుగ్గ నరేష్ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, సీపీఎం పార్టీ కార్యదర్శి సిరిగిరి సారయ్య ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ నరేష్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, ఉట్కూరి సురేష్, బోడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వ కృషి

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండలో ఈ నెల 19న సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జయంతి సందర్భంగా నియోజకవర్గానికి రూ.3.60 లక్షల మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. లంబాడ జాతిలో పూజలు చేసే విధానాన్ని జాగృతం చేసిన మహానీయుడు సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ అన్నారు. సేవాలాల్ జయంతి



వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఆర్డీఓ లీల, గిరిజన సంఘం అద్యక్షులు కేతావత్ లక్ష్మణ్‌నాయక్, చందర్, నేనావత్ శ్రీనునాయక్, పాపనాయక్, సర్దార్‌నాయక్, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మెడలో గొలుసు దొంగతనం -దేహశుది చేసి పోలీసులకు అప్పగించిన స్థానికులు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ సమీపంలోని వర్డ్అండ్‌డీడ్ పాఠశాల ఎదుట ఓ వృద్దురాలు మెడ నుంచి బంగారం గొలుసును దొంగిలించిన యువకుడిని స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాంతినగర్‌కు చెందిన వృద్దురాలు మేకల లీలమ్మ తన ఇంటి నుండి బయటకు వెళ్లి రోడ్డు దాటుతుండగా హైద్రాబాద్‌కు చెందిన ఇర్ఫాన్ వృద్దురాలు మెడలో ఉన్న 4 తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయేందుకు యత్నించగా వృద్దురాలు కేకలు వేసింది. కేకలు విన్న స్థానికులు యువకుడిని పట్టుకొని టూటౌన్ పోలీసులకు అప్పగించారు. పాత



నేరస్తుడని ఈ మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారిస్తున్నట్లు టూటౌన్ సిఐ నిగిడాల సురేష్ తెలిపారు.

## శివాలయంలో ఏర్పాట్లు పూర్తి

*కేతేపల్లి,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

ఈ నెల 18న జరిగే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని ఇనుపాముల గ్రామంలోని శివాలయాన్ని దేవాలయ కమిటివారు ముస్తాబు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వారు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం కొత్తగూడెం వద్ద నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధానరహదారిపై బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దేవనూరి నవీన్(35) స్వస్థలం ముంబైకాగా ప్రస్తుతం విజయవాడలో నివాసం ఉంటున్నాడు. మెంటల్లీ డిజార్డర్ కావడంతో ట్రీట్‌మెంట్ నిమిత్తం అతనిని ఈనెల 15న బంధువులు ముంబై వెళ్లేందుకు ట్రైన్‌కు పంపినట్లు తెలిపారు. అయితే కొత్తగూడెం పరిధిలోకి ఎలా చేరుకున్నాడో తెలియదు..కానీ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు చెప్పారు. మృతునికి భార్య కావ్య, ఇద్దరు సంతానం ఉన్నట్లు తెలిపారు. మొదట గుర్తు తెలియని వ్యక్తిగా భావించిన మృతదేహం పరిసర ప్రాంతాల్లో దొరికిన సెల్‌ఫోన్ అధారంగా వివరాలను రాబట్టినట్లు రూరల్ ఎస్‌ఐ నర్సింహులు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అయన పేర్కొన్నారు.

## ఈ నెలాఖరు వరకు సదరమ్ క్యాంపులు

*మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

దివ్యాంగ సర్టిఫికెట్ల జారీకి ఈనెలాఖరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సదరం క్యాంపులను నిర్వహిస్తున్నట్లు దివ్యాంగ అధ్యాపక ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోంద్ర రాములుయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్‌లు తెలిపారు. గురువారం స్థానికంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాలు, పిహెచ్‌లు, జిల్లా దవాఖనాల్లో క్యాంపులను నిర్వహిస్తారని, బదిలీల ప్రక్రియ కొనసాగుతున్నందున దివ్యాంగులైన టీచర్లు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట జనరల్ సెక్రటరీ సునీల్‌కుమార్, వ్యవస్థాపకులు వెంకటేశ్‌లున్నారు.

## అలయాలు అధ్యాత్మికతను పెంపొందిస్తాయి

*ముల్కలకాల్వ(మిర్యాలగూడరూరల్),ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం ముల్కలకాల్వ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అలయాలు అధ్యాత్మికతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి , ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అలగడప పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, సర్పంచ్ బోగబోయిన రాజుయాదవ్, నాయకులు చిట్టిబాబునాయక్, రవి, హరిప్రసాద్, సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి: ఎమ్మెల్యే

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



విద్యార్థులు చెస్ పోటీలతో పాటు వివిధ క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఇటీవల కోదాడలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ పోటీల్లో అండర్-13 విభాగంలో ద్వితయ స్థానం శ్రీవైష్ణవ, అండర్-13 విభాగంలో బెస్ట్‌ప్లేయర్‌గా సాయి ప్రణిత్, అండర్-11 విభాగంలో ఫస్ట్‌ప్లేస్‌లో శ్రీవాత్సవ, దక్షిత్ థర్డ్ ప్లేస్‌లో నిలిచి పలు బహుమతులు సాధించిన విద్యార్థులను, కోచ్ వరప్రసాద్‌ను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గీత తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న శైవక్షేత్రాలు

*త్రిపురారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో శ్రీపార్వతి జడల రామలింగేశ్వరస్వామి దేవాలయంతో పాటు మండలంలోని నీలాయిగూడెం, బొర్రాయిపాలెం, కామారెడ్డిగూడెం, బెజ్జికల్ తదితర గ్రామాల్లోని శైవక్షేత్రాలు సుందరంగా అలకరణలు చేసి ముస్తాబవుతున్నాయి. ఈనెల 18న జరిగే మహాశిరాత్రి పండుగను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధతో ఘనంగా జరిపేందుకు విద్యుత్ దీపాలతో అలంకరించి దేవాలయాల కొత్త సొగసులను అద్దుతున్నారు.

## పోలీసుల అదపులో ఉన్న యువకుడు పరారీ..!

*మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

గంజాయి వినియోగం, విక్రయాల పూర్తి వివరాలను రాబటేందుకు ఒన్‌టౌన్ పోలీసులు మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఓ యువకుడిని అదుపులోకి తీసుకోగా ..అ యువకుడు పోలీస్‌స్టేషన్ నుండి పరారైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక గాంధీనగర్‌కు చెందిన విజయ్ అలియాస్ కరీంగా చెలామణి అవుతున్న యువకుడు గంజాయి విక్రయాలపై ఇటీవల ఒన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే అతనిని విచారణ నిమిత్తం ఒన్‌టౌన్ స్టేషన్‌లోని బాత్ రూమ్ వైపు వెళ్లిన అ యువకుడు పోలీసుల కళ్లు కప్పి స్టేషన్ వెనుక నుండి గోడను దూకి పరారయ్యాడు. పోలీస్‌స్టేషన్ నుండి పరారైన యువకుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఒన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

## ఆయా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



*మోతె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని బొడ బండ్లగూడెం గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా పాపమ్మ ఇటీవల అకాల మృతి చెందడంతో పాపమ్మ కుటుంబానికి గురువారం సర్పంచ్ ఏపూరి సాయి కృష్ణ చేతుల మీదుగా శిశు సంక్షేమ శాఖ అధికారిని జ్యోతి పద్మ ఆదేశానుసారం సీడీపీఓ శ్రావణి, సూపర్ వైజర్ మంగతాయి, పాపమ్మ కుటుంబ సభ్యులకు ఇరవై వేల రూపాయల చెక్కును ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాలలో వెలుగులు . కుంభం నరేష్

*చందంపేట,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు రెండో విడత కార్యక్రమం సర్వత్రా హర్షాతిరేకాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారని బిఆర్‌ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కుంభం నరేష్ అన్నారు. గురువారం నేరేడుగొమ్ము మండల పెద్ద మునిగల్ గ్రామంలో కంటివెలుగులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పైసా ఖర్చులేకుండా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు, కంటి ఆద్దాలు పంపిణి చేస్తున్నందున ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వానికి రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటివెలుగు ప్రోగ్రాం డాక్టర్ ప్రజ్ఞసాగర్, సిబ్బంది, ఆశా వర్కర్లు, భానుప్రకాష్, ఆదం, అంజయ్య, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూమలకు రీ సర్వే

*చందంపేట,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

చందంపేట మండలం పొగిళ్ల, పాత కంబాలపల్లి, బొల్లారంపట్టి పోడు భముల రీసర్వే చేసేందుకు అధికారులు గురువారం గ్రామాలలో సేద్యం చేస్తున్న పోడు భూములకు రిసర్వే నిర్వహించారు. గతంలో సర్వే చేసి ఈ భూములకు అవకతవకలు జరగాయని ఆయా గ్రామాల సర్పంచులు ,రైతులు జిల్లా కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదు మేరకు రీ సర్వే నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రోజారవినాయక్, ఉప సర్పంచ్, మాజి ఉప సర్పంచ్ , ఆయా గ్రామాల ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

*కేతేపల్లి,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



కేతేపల్లి మండంలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన రైతు పులుసు శంకర్ ఎద్దు నకిరేకల్‌రోడ్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ వైరు తగిలి మృతి చెందింది. తనజీవనాధరమైన ఎద్దు మృతి చెందడంతో రైతు ఆంధోళన చెందారు. గ్రామంలోని అన్ని ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కార్యకర్తల్లో జోష్ నింపుతున్న జోడో యాత్ర

చింతపల్లి,16ఫిబ్రవరి, ప్రభాతవార్త: కాంగ్రెస్ హాథ్‌సే హాథ్ జోడో యాత్ర మండలంలో కొనసాగుతోంది.కాంగ్రెస్ నేతలకు డుప్పు చప్పుళ్ల మధ్య మంగళహారతులతో ప్రజలు స్వాగతం పలికారు. గురువారం చింతపల్లి మండలం కుర్మేడు, ప్రశాంతపురి,గొల్లపల్లి, ఉమ్మాపురం, చాకలిశేరిపల్లి, రోటిగడ్డతండా గ్రామాలలో యాత్ర కొనసాగింది.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కళ్లకుకట్టినట్లు ప్రసంగాలు చేయడంతో ప్రజలనుండి విశేష స్పందన లభించింది.పండించిన పత్తి పంటలు అమ్ముకోవడానికి బక్కచిక్కిన బక్క రైతులు పడుతున్న వ్యధలపై ప్రసంగాలు సాగడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం కలిగించింది.పాద యాత్రతో గల్లీగల్లీనా కాంగ్రెస్ శ్రేణులు పర్యటించడంతో కార్యకర్తల్లో కొత్త జోష్ కనిపించింది.ప్రధానంగా రుణమాఫి, ధరిణిబంధు,డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, అధ్వాన్నమైన రోడ్ల పరిస్థితిపై వివరించడంతో పాటు స్థానికంగా నెల కొన్న మౌలిక సమస్యలను నేతలు ఎండగట్టడంతో ప్రజలనుండి హర్షాధికేతనాలు వ్యక్తం అయ్యాయి.కళాకారులతో ,డప్పు చప్పుళ్లతో జోడో పాదయాత్ర కొనసాగడంతో కార్యకర్తలను ఉర్రూతలూగించారు. ఏ గ్రామంలోనైనా పాదయాత్ర నిర్వహించేముందే గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించి కాంగ్రెస్ నేతలు యాత్రను ప్రారంభించడంతో ప్రజలనుంచి అపూర్వ స్పందన వస్తోంది.నేతలందరూ ఒక తాటిపైకి వచ్చి కాంగ్రెస్ కార్యకర్తలకు భరోసా కల్పించడంతో మండలంలోని కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం



కనిపించింది.ఆదే ఐక్యతను మున్ముందు కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని కిందిస్థాయి కార్యకర్తలు పేర్కొంటున్నారు.ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ,కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ,పేదలను అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు సిరాజ్‌ఖాన్, గిరి, అంగిరేకుల నాగభూషణం,పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దేవాలయ నిర్మాణానికి విరాళం ప్రకటించిన డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ అర్బన్,16ఫిబ్రవరి,ప్రభాతవార్త: నల్లగొండ పట్టణ కేంద్రంలోని పాతబస్తీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి సాహిత్య దంపతులు గురువారం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మిస్తున్నదేవాలయ నిర్మాణ పనులకు వారు 11లక్షల11వేల 116రూపాయల విరాళం అందజేస్తానని పలువురు ఆర్ఎస్ఎస్ సంఘం పెద్దలు గార్లపాటి వెంకటయ్య, ఇటికాల కష్టయ్య, సూరిగిళ్ల యాదగిరిల సమక్షంలో వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహబూబ్ నగర్ ప్రభారి వీరెల్లి చంద్రశేఖర్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, కస్తూరాజు



వెంకన్న, ధళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాకి నర్సింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆవుల మధు, గడ్డం మహేష్, అక్కేనపల్లి బలరామ్, నరాల శంకర్, రావిరాల కాశమ్మ, లక్ష్మీప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలు మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు

## ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నూతనకల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ఆలయాలు మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయానికి అలాంటి ఆలయాలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేసుకొని భక్తి బావాన్ని పెంపొందిప చేసుకోవాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవ ద్వజారోహణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తికి కలిగి ఉండాలని, ఆధ్యాత్మికతతోనే మనసు ప్రశాంతత దొరుకుతుందని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణ పనులను తనవంతుగా మరియొకసారి ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీగల గిరిధర్‌రెడ్డి, కొంపెల్లి మల్లారెడ్డి,



తోణుకుమారి సైదులుగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో తనిఖీ చేసిన రీజినల్ మేనేజర్ శ్రీదేవి

దేవరకొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



దేవరకొండ ఆర్టీసీ డిపోను రీజినల్ మేనేజర్ శ్రీదేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొండమల్లేపల్లి, మాల్ బస్ స్టేషన్లను తనిఖీ చేసి అక్కడి వసతులను పరిశీలించారు. అనంతరం దేవరకొండ డిపోలో కార్యాలయ రికార్డులను, గ్యారేజ్ పరిశీలించి ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట డివిఎం శివశంకర్, ఆర్ఎం కార్యాలయం సిబ్బంది లావణ్య, అసిస్టెంట్ మేనేజర్ బారతి బాయి, డిపో మేనేజర్ రాజీవ్‌ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేరమ్మ యాడి పూజ కార్యక్రమం



తుర్కపల్లి, ప్రభాతవార్త : తుర్కపల్లి మండల కేంద్రంలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాల సందర్భంగా రెండో రోజు మేరమ్మ యాడి పూజా కార్యక్రమాన్ని తుర్కపల్లి మండలం గిరిజన నాయకులు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, సర్పంచ్ బిచ్చునాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు బద్దు నాయక్, నాయకులు భూక్యా రవీందర్‌నాయక్, రాజేష్‌నాయక్, భాస్కర్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ను అదా చేద్దాం..

త్రిపురారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త వ్యవసాయ, గృహ, వాణిజ్య అవసరాలకు వినియోగించుకునే విద్యుత్‌ను అదా చేసి భవిష్యత్ అవసరాలకు విద్యుత్ సమస్యతలెత్తకుండా చూసేందుకు వినియోగదారులు సహకరించాలని ఎఇ ఎన్.రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం అయన స్థానికంగా మాటా్లడుతూ విద్యుత్ వినియోగం పెరిగినందున సరఫరా డిమాండ్‌లో ల్ల తేడా లేకుండా రైతులు తమ వ్యవసాయ పంపుసెట్లకమరి చ్చన ఆటోమెటిక్‌లను తొలగించి కరెంట్ వృధానరికట్టాలన్నారు. వినియోగదారులందరూ విధిగా తమ బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థ అరి్థకాభివృద్ధికి సహకరించడంతో పాటు సంస్థను కాపాడుకుందామన్నారు. విద్యుత్ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని, వాటి పరిష్కారానికి తమ సిబ్బ ంది అందుబాటో్ల ఉంటారన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన 29 మంది కళ్యాణ లక్ష్మీ లబ్దిదారులకు మంజూరైన రూ.29 లక్షల విలువగల చెక్కులను, చీరలను ఆయన అందజేసి మాట్లాడారు. ఆడపిల్లల పెండ్లి కోసం తల్లిదండ్రులు అప్పులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులు పోరం మండల అధ్యక్షులు గునెడి శ్రీనివాస్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ వెంకటయ్య, ఎంపీటీసీ కుంబం శ్రీశైలం, రమావత్ కొండల్, గిరి, జగన్, బొడ్డుపల్లి కృష్ణ, శిమర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమం



ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: కందగట్లలో పటేల్ రమేష్‌రెడ్డి పాదయాత్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాల్లో 2 లక్షల రూపాయలను ఒకే విడతలో మాఫీ చేయడం జరుగుతుందని, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం మహాపాదయాత్ర లో భాగంగా ఆత్మకూర్ ఎస్ మండలం భజన తండా, కందగట్ల గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఇంటి స్థలం ఉన్న పేదవారికి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల సాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, సైదిరెడ్డి, మల్లారెడ్డి, గుణగంటి మల్సూర్ అరవిందర్‌రెడ్డి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలు, చార్జీల పెంపును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి

వలిగొండ, ప్రభాతవార్త :




విద్యుత్ కోతలు, లోవోల్టేజీ విద్యుత్ చార్జీల పెంపును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ పార్టీ అద్యక్షుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీపీసీసీ పిలుపు మేరకు విద్యుత్ అప్రకటిత విద్యుత్ సరఫరాపై ధర్నా, రాస్తారోకో కార్యక్రమాల పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద రాస్తారోకో, ధర్నా నర్విహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నూది రమేష్‌రాజు మాట్లాడుతూ .. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ కోతలతో, లోవోల్టేజీతో రైతులను, గృహ వినియోగ విద్యుత్ బిల్లుల పెంపు ఆలోచనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించకుండా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తగిన మూల్యం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగేందర్‌రెడ్డి, పలుసం సద్దీష్‌గౌడ్, బత్తిని లింగంసహదేవ్, కాసుల వెంకన్న, శర్పుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి దాతను సన్మానించిన గ్రామప్రజలు

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని కంచనపల్లి గ్రామంలో బొడ్రాయి నిర్మాణ ప్రతిష్టకు పూర్తి సహాయం అందించిన కందాడి ప్రభాకర్‌రెడ్డిని గురువారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు, గ్రామస్తులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పర్ ఎమ్మె వెంకటేశం, వార్డుసభ్యులు వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జంగారెడ్డి



వలిగొండ, ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన బొల్ల కృష్ణహారిక వివాహం జనగాం జిల్లా కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో జరిగింది. ఈ వాహన వేడుకలకు వలిగొండ మండలం పైల్వాన్‌పురం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎలిమినేట్టి జంగారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

తుర్క పల్లి, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి కేసిఆర్ చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలియజేయాలని బిజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం పెద్ద తండాలో జరిగిన రుస్తాపూర్ శక్తి కేంద్ర ఇంచార్జ్ ర్యాకల రమేష్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన ప్రజాఘోష బిజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని, అట్టి పథకాలను ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాల్లో ప్రతి ఒక్కరికి వివరించాలని అన్నారు. రాబోవు కాలంలో కేంద్రంలో రాష్ట్రంలో బిజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. కార్యకర్తలు సైనికులు వలే పనిచేసి బిజేపీ పార్టీ బలోపేతనాఇకి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొండెన రాజుగౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెడ్డి పురుషోత్తంరెడ్డి, జిల్లా మహిళా మోరాన ఉపాధ్యక్షురాలు గోనె స్వరూపకృష్ణ, రుస్తాపూర్ సర్పంచ్ వంకరి లావణ్యనారాయణ, బిజేపీ



నాయకులు పడాల శ్రీనివాస్ (అడ్వకేట్), జక్కుక వెంకటేష్‌యాదవ్, బూత్ అధ్యక్షులు రామునాయక్, దాసరి సురేష్, నాయకులు మాలోతు గణేష్, కానుగంటి భాస్కర్‌యాదవ్, మేకల లావణ్య, అశోక్‌కుమార్, చైతన్యరెడ్డి, చంద్రారెడ్డి, రాజునాయక్, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఇంద్రియాల జంపన్నవాగుపై వంతెన నిర్మించాలి

### -పీవీ శ్యాంసుందర్‌రావు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

ప్రజాఘోష బిజేపీ భరోసా కార్నర్ మీటింగ్ ఇంద్రియాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా అద్యక్షుడు పీ.వీ.శ్యాంసుందర్‌రావు పాల్గొన మాట్లాడుతూ .. గతంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఇంద్రియాల జంపల్లి వాగుపై వంతెన వేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కార్యకర్తలకు దిశానిర్దేశ్యం చేశారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ చింతల రామకృష్ణ, బత్ కమిటీ అద్యక్షులు ఎర్ర విక్రమ్‌గౌడ్, చింతల ఉపేందర్, బంటు శ్రీశైలం, జిల్లా ఉపాద్యక్షుడు పిట్టల అశోక్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క క్రిష్ణ, కార్నర్ మీటింగ్ అసెంబ్లీ కో.ఆర్డినేటర్




రాచకొండ కృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కేసారం కృష్ణారెడ్డి, ఎర్ర లక్ష్మణ్, ఎర్ర మహేష్, మునుసూరి యాదగిరి,బండిరాల సుశీల, పల్లెకడి బసవయ్య, సందేన బాలనర్సింహా, గోదాస లింగస్వామి, పంతంగి వినయ్‌చారి, కొమ్ము భానుచందర్, శనిగరం జగదీశ్వర్, పెద్దిరెడ్డి పవన్, పెద్దిరెడ్డి నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో యువకుడికి 20 సంవత్సరాల జైలుశిక్ష

### - హర్షం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్

### - బాధితురాలికి రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియా

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితునికి 20 సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధిస్తున్నట్లు జిల్లా సెషన్స్ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. కోర్టు తీర్పు విషయమై పోలీస్‌శాఖ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించింది. కేవలం సంవత్సరం కాలంలోనే కేసును విచారణ జరిపి సాక్షులను, బాధితులను విచారించి నిందితునికి జైలుశిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని కోదాడ డీఎస్పీ, హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి, నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్, కోర్టు డ్యూటీ పోలీసులను జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అభినందించారు. నేరేడుచర్ల మండలకేంద్రంలో 7.1.22న మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందని బాధితురాలి తల్లి నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు నేరేడుచర్ల మండలకేంద్రానికి చెందిన ఒంటిపులి కోటేశ్వరరావు (27) ఘాతుకానికి పాల్పడినట్లు గుర్తించి నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్ నందు ఫోక్సో చట్టం2012, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ప్రకారం నేరం సంఖ్య 10/22 ప్రకారం నిందితునిపై కేసు నమోదుచేశారు. ఈ ఘటనకు సంబందించి దర్యాప్తు అధికారులు అప్పటి కోదాడ డీఎస్పీ రఘు, నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్‌లు విచారణ జరిపి నేరాభియోగపత్రాలను కోర్టుకు దాఖలు చేశారు. దీనిపై పూర్తి సాక్ష్యాధారాల ప్రకారం సాక్షులను, బాధితులను విచారించిన 1వ అదనపు సెషన్స్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత నిందితుడువంటిపులి కోటేశ్వరరావు నేరానికి పాల్పడినట్లు నిర్ధారించి నేరస్థునికి 20 సంవత్సరాల జైలుశిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు. నేరాలకు పాల్పడితే ఏనాటికైనా చట్టపరమైన శిక్షలు తప్పవని ఎస్పీ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. రాష్ట్ర పోలీస్‌శాఖలో అమలవుతున్న కోర్టు డ్యూటీ ఫంక్షనల్ వర్టికల్ ఆధారంగా సిబ్బంది సామర్ధ్యంతో పనిచేసి అతి తక్కువ కాలంలోనే కేసును ఛేదించి నేరస్థునికి శిక్షపడేలా చేయడం అభినందనీయమన్నారు. బాధితురాలికి న్యాయం చేయడం జరిగిందని, బాధితురాలిని భరోసా సెంటర్‌నందు నైతికంగా, సామాజికం మానసికంగా కౌన్సిలింగ్ నిర్వహించి భరోసా కల్పించారు. ప్రభుత్వం నుండి మంజూరైన రూ.6లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించారు. ఈ కేసులో బాగా పని చేసిన కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సిఐ రామలింగారెడ్డి, నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్, కోర్టు సిపి త్యాగరాజు, కోర్టు డ్యూటీ సిబ్బందిని నేరేడుచర్ల పోలీస్‌సిబ్బందిని ఎస్పీ రాజేంద్రప్రసాద్‌ను అభినందించారు.

## ఆలయంలో సహస్రనామ ఫలపుష్పార్చన

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం సహస్రనామ ఫలపుష్పార్చనలో భాగంగా స్వామివారికి, అమ్మవారికి సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకం, బాలభోగ నివేదన, మంగళశాసనం జరిగింది. తదనంతరం బొడ్డుబండ మీద శేషవాహనంపై నర్సింహాపురం గ్రామం కోదాడ మండలంకు చెందిన కనుమర్లపుడి గోపి గౌతమి దంపతుల చేతుల మీదుగా శ్రీశాల్మలీ కంద రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి సహస్రనామ పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా



నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణరావు, అర్చకులు, భక్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 18వ తేదీన నూతన దేవాలయ శంకుస్థాపన

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:

అనుముల మండలం పేరూరు గ్రామంలో వేంచేసి ఉన్న ప్రాచీన కాలం నాటి చెన్నకేశవ స్వామి దేవాలయం పునర్ నిర్మాణంలో భాగంగా 18వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నూతన దేవాలయ శంకుస్థాపన నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ నిర్వహకులు సీఐ అర్వపల్లి అంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా 18వ తేదీ శనివారం ఉదయం గణపతి పూజ, గణపతి హోమం, నవగ్రహ హోం, మహాపూర్ణాయుతి, శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమానికి గ్రామస్థులంతా పాల్గొని ఇంటికి ఒక బిందె నీటితో శంకుస్థాపన చేస్తున్న శంఖువు పైన అభిషేకం చేయాలని కోరారు. శంకుస్థాపన కార్యక్రమానికి పునర్ నిర్మాణ సేవలో సహకరించిన దాతలు, పెద్దలు, ముఖ్యులు, భక్తులు , అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## మల్లికార్జునస్వామి ఆలయ చైర్మన్‌గా సత్యం నేడు ప్రమాణ స్వీకారం

తిరుమలగిరి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలపరిధిలోని జలాల్‌పురం గ్రామంలోని మల్లికార్జునస్వామి దేవస్థానం నూతన చైర్మన్‌గా అదే గ్రామానికి చెందిన ముత్తినేని సత్యంను నియమిస్తూ దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నేడు ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్నారు. సభ్యులుగా వేముల దేవయ్య, చెవుగోని శ్రీను, కొమ్ము ఉపేంద్ర, ఎద్దసాని అంజయ్య నియమితులయ్యారని ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తన నియామ కానికి సహకరించిన జిల్లా విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నేడు ప్రమాణ స్వీకారానికి విచ్చేస్తున్న ప్రతి ఒక్కరికి ఆహ్వానం తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు.

## చీకూరి వెంకయ్య సేవలు చిరస్మరణీయం

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు చీకూరి వెంకయ్య దశదిన కర్మ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదరి శి, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యరగాని నాగన్నగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత పారిశ్రామికవృత్తి అభివృద్ధికి చీకూరి వెంకయ్య అహర్నిశలు కృషి చేశారని, కల్లుగీత కార్మిక వృత్తికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమనా న్నరు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి గుంటక కరుణాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి పోతనబోయిన రామూర్తి, సలికంటి జానయ్య, మేకపోతుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు అధికారుల వైఖరికి నిరసనగా రాస్తారోకో, ధర్నా

తిరుమలగిరి(నాగారం) ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నాగారం మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో కరెంటు అధికారుల వైఖరికి నిరసనగా గురువారం సూర్యాపేట, జనగామ ప్రధాన రహదారిపై ఆ గ్రామానికి చెందిన దళితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ బిల్లు కట్టలేదనే సాకుతో గ్రామంలో పని చేస్తున్న కరెంటు సిబ్బంది ఇండ్లలోకి చొరబడి దౌర్జన్యంగా ఫ్యాన్లు, టివి, సెటిబెలైజర్లను ఎత్తుకెళ్లడం బాధాకర విషయమనివారన్నారు. దీని ద్వారా దళితుల ఆత్మగౌరవం దెబ్బ తిన్నదని, దళితులను అగౌరవపరిచే విధంగా వ్యవహరించిన సిబ్బందిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్య లు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు 100యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందిస్తామని చెపుతుంటే కరెంట్ అధికారులు మాత్రం అటువంటి పథకం ఏమీలేదని ముక్కుపిండి బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దళితులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 365 పి జాతీయ రహదారిపై ఒక గంటసేపు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న నాగారం ఎస్ఐ ముత్తయ్య, ధర్నా చేస్తున్న వారితో మాట్లాడి కరెంటు సిబ్బంది తీసుకెళ్లిన వస్తువులను తిరిగి ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో పంది గణేష్, ఎర్ర నరేష్, వీరమల్లు, అంబేద్కర్, ఎర్ర రాంబాబు, యాకుబ్, గిరిప్రసాద్, సురేష్, నర్సింహ, అయిలయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాలలో పశువైద్యశిబిరం ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం జాల గ్రామంలో గురువారం పశు వైద్య కేంద్రం ద్వారా ఉచిత వైద్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, పాలక మండలాలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజాపేటలో బాధిత కుటుంబాలకు నమిల కేదారి సాయం

రాజాపేట ప్రభాతవార్త:





రాజాపేట గ్రామంలో మరణించిన స్వర్గం రామచంద్రం కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి 50 కేజీల బియ్యం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు హరిబాబు, రంగచారి, సత్యం, పోచయ్య, హైమద్, రమేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల రాజాపేట గ్రామంలో మరణించిన మేరే నాగరాజు కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి 50 కేజీల బియనంయ ఇవ్వగా మిత్రులు బిక్షపతి, నరేందర్, రాజయయ, నారాయణ, అవినాష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాలను నమిల కేదారి పరామర్శించారు.

## చల్లూరులో తోటి స్నేహితుల సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో ఇంజ మల్లేష్ అనారోగ్యంతో



బాధపడుతున్నందగా కుటుంబానికి గురువారం తోటి స్నేహితులైన 2000-2001 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు వారికి ఆర్థిక సాయానిన రూ.20వేలు అందజేసి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు శేఖర్, మాటూరి బాలరాజ్, దొడ్డి సత్యం, ప్రజా సేవా సమితి సభ్యులు గ్రామ వార్డు మెంబర్ భీమగాని వెంకటేశం, గుంటి కరుణాకర్, లింగ యువరాజు, కీర్తి, గౌరీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ అంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని విద్యానగర్ శ్రీ అభయ అంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు,హోమంలు నిర్వహించారు. ఉష్ట వాహన, బలి పీఠం కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్,టిఎస్‌టిడిసి చైర్మన్ గూడూరి ప్రవీణ్, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య హాజరయ్యారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో ఘనంగా శాలువతో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, బొల్లి రాంమోహన్ వివిధ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పుట్ట శైలజా



రామగిరి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త

మండలంలోని బేగంపేట్ గ్రామంలో బుధవారం జరిగిన పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పుట్ట శైలజా మంథని మునిపాల్ చైర్మెన్ రాత్రి పాల్గొన్ని మొక్కులు చెల్లించు కున్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలో బుధవారం పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అంగరంగా వైభవంగా గ్రామ ప్రజల ఆనందోత్సవాల మధ్య జరిగాయి. కాగా ఈ వేడుకల్లో మంథని మునిపాల్ చైర్మెన్ పుట్ట శైలజా పాల్గొన్ని బోనం ఎత్తుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా మంథని నియోకవర్గ ప్రజలందరూ చల్లాగా ఉండాలని వేడుకున్నారు. ఈ పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో సర్పంచ్ బుర్ర పద్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

మనాకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన నూనె లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు ఆదేశాలమేరకు మండల బీజేపీ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు భాసబోయిన ప్రదీప్‌యాదవ్, దళితమోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ్ర సురేష్, బూత్ అధ్యక్షుడు పిల్లి స్వామి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారంగా బ్రహ్మేశ్వరుడు

## - సత్యదేవుడుగా నిలుస్తున్న బ్రహ్మేశ్వరాలయం

## - ఉత్తరవాహినిగా ప్రసిద్ధి చెందిన శివుడు



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని అతిపురాతనమైన, ప్రసిద్ధి చెందిన బ్రహ్మేశ్వరాలయంలో కొలువుదీరిన శివుడు భక్తులకు కొంగు బంగారంగా, సత్యదేవుడిగా వెలుగొందు తున్నాడు. భక్తిశ్రద్ధలతో, శివనామస్మర ణతో ఇక్కడి బ్రహ్మేశ్వరున్ని కొలిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. కొన్నేళ్ల క్రితం లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గోదావరి నది ఒడ్డున వెలిసిన బ్రహ్మేశ్వరాలయం కనకాపూర్ గ్రామ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో దినది నాభివృద్ధి చెందుతుంది. ఇక్కడి



ఆలయంలో ప్రతీనిత్యం పూజలు నిర్వహి ంచబడుతాయి. ఈ ఆలయానికి జిల్లాలోని పలు గ్రామాలు, మండలాలు, మహా రాష్ట్ర, నిజా మాబాద్ , కరీంనగర్ తదితర ప్రాంతాల నుంచి సైతం భక్తులు వస్తుంటారు. శివరాత్రి రోజున భక్తులు గోదావరి నదిలో స్నానమాచరించి ప్రత్యేక పూజలు చేయడంతో కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కాకతీయుల కాలంలో గణపతి దేవుడు పాలనలో ఏళ్ల కిందట బ్రహ్మేశ్వరాలయాన్ని రాతితో నిర్మించారు. ఇక్కడి ప్రత్యేకత ఆలయ సమీపంలో ఉత్తరం దిక్కుగా గోదావరి నది ప్రవహిస్తూ ఉత్తర వాహినిగా పిలువబడుతుంది. అలాగే సూర్యోదయం వేళ కాంతి కిరణాలు గోదావరిలోని నీటిపై పడి నేరుగా ఆలయంలోని శివలింగంపై పడతాయి. మండలంలోని కనకాపూర్ గ్రామ శివారులోని గోదావరి నది ఒడ్డున ఈ ఆలయం నిర్మించడంతో వర్షాకాలంలో గోదావరి ప్రవాహానికి ఈ ఆలయం ముంపునకు గురవుతుందని, ఏళ్ల తరబడి నీటిలోనే ఉండేది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో మరింత ముంపుకు గురవుతుంది. కొన్నేళ్ల కింద నేపాల్ నుంచి సత్యానంద స్వామీజి ఇక్కడికి వచ్చారు. మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు...

ప్రతీ శివరాత్రిన బ్రహ్మేశ్వరాలయంలో మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు జరుగుతు ంటాయి. మండలం నుండే కాకుండా ముధోల్, దిలావర్‌పూర్, నిర్మల్‌తోపాటు వమారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి శివున్ని దర్శించుకుంటారు. చివరి రోజు కనకాపూర్ గ్రామఅభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. కనకాపూర్ సర్పంచ్ సాలయి నరేష్ రావడంతో బ్రహ్మేశ్వరాలయం బయటి ప్రపంచానికి వెలిసిందని, దక్షిణ భారతదేశంలో శివాలయం పరిరక్షణ కోసం నేపాల్ నుంచి కొందరు స్వాములు వచ్చారు. ఇందులో సత్యానంద స్వామిజి వచ్చి ముంపునకు గురవుతున్న బ్రహ్మేశ్వరాలయాన్ని పునరుద్ధరించారు. ఆలయాన్ని తెరిచి దూపదీప నైవేద్యాలు సమర్పిస్తుంటారు. భక్తులు బ్రహ్మేశ్వరున్ని నమ్ముకుని కోరుకున్న కోరికలు ఫలిస్తుండడంతో భక్తుల తాకిడి మరింత పెరిగింది.

# ఘనంగా కూచాడి శ్రీహరిరావు జన్మదిన వేడుకలు

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలంలోని ఇప్పచెల్మ, లింగాపూర్,పెండల్‌దారి, తాండాలలో గురువారం కూచాడి శ్రీహరిరావు జన్మదిన వేడుకలను స్వర్ణ సర్పంచ్ ఆయేషా సిద్దిక, అబ్దుల్ అది ఉప సర్పంచ్ మజార్‌లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. అనంతరం 300 మంది మహిళలకు చీరలను పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రతీనిత్యం ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రవికుమార్, పూదరి అరవింద్, రొడ్డ మారుతి, వెంకట్‌రెడ్డి, బొల్లోజి నర్సయ్య, గ్రామ యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొండగట్టుకు వెళ్లొస్తానని చెప్పి అదృశ్యమైన వ్యక్తి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకోవడానికి వెళ్లి వస్తానని చెప్పిన ఓ వ్యక్తి వారం రోజులైనా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన వారి ఇళ్లతోపాటు బంధువుల ఇళ్లలో సైతం వెతికిని ఫలితం లేకపోవడంతో చివరకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఘటన లోకేశ్వరం మండలంలో జరిగింది. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం పిప్రి గ్రామానికి చెందిన అనుగంటి నర్సయ్య అనే వ్యక్తి కొండగట్టు అంజనేయస్వామి దేవాలయానికి వెళ్తున్నానని చెప్పి ఈనెల 9వ తేదిన ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. కాగా వారం రోజులైనా నర్సయ్య ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కొండగట్టుకు వెళ్లి వెతికారు. కానీ ఆచూకీ లభించకపోవడంతో గురువారం నర్సయ్య భార్య రాధ లోకేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పిఎస్బి వాడడంతో ఎరువులను ఆదా చేయవచ్చు

## - జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్

*ముధోల్, ప్రభాతవార్త :*

పాస్ఫరస్ సెల్లో బ్లింగ్ బ్యాక్టీరియా(పిఎస్బి)ను వాడడం వలన డిఎపి ఎరువు ఆదా చేయవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ సూచించారు. గురువారం మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో జైపాల్‌రెడ్డి అనే రైతు పొలాన్ని మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎస్బీ వాడడం వల్ల రైతులు ఎకరానికి 1450 రూపాయల ఖర్చు తగ్గించవచ్చని తెలిపారు. రైతులు నాటే ముందు ఖచ్చితంగా ఒక లీటరు పిఎస్బిని ఇసుక లేదా పేడలో కలిపి వాడితే భూమిలో కుప్పలుగా ఉన్న కరగని భాస్వరం కరిగే రూపంలోకి తీసుకువస్తుందని వివరించారు. దీంతో మొక్కలు ఉపయోగించుకునే విధంగా మారుస్తుందన్నారు. రైతులు ఖర్చు తగ్గించి ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా భూమి సైతం సారవంతంగా ఉంటుదని



వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆజ్మీర భాస్కర్, ఏఈవో శ్రీనివాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యక్రమాల లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఫిబ్రవరి 26లోగా పట్టణ ప్రాంతాల్లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, పోడు పట్టాల పంపిణీ కొరకు పాస్‌పుస్తకాల ముద్రణ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. గురువారం రోజు హైదరాబాద్ నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి కంటివెలుగు, పోడు భూములు, 58,59,76,118 ప్రభుత్వజీవోల చేయాల్సిన క్రమబద్ధీకరణ, తెలంగాణకు హరితహారం, రెండు పడకగదుల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ కంటి వెలుగు శిభిరాల నిర్వహణలో ఎలాంటి అశ్రద్ద వహించరాదని, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని శిభిరాల వద్ద అవసరమైన చల్లనీరు, ఓఆర్ఎస్‌ను అందుబాటులో ఉంచాలని, ముందు జాగ్రత్త చర్యలు చేయాలని అన్నారు. జిల్లాలో కంటివెలుగు ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణీ జరుగుతుందని, లబ్ధిదారులకు అందించిన తర్వాత వారి ఫోటోను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారకు. రాష్ట్రంలో జిహెచ్ఎంసి మినహాయించి పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన 42 వేలకు పైగా రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారుల కేటాయింపు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 6,620 మాత్రమే జరిగిందని, ఫిబ్రవరి 26 నాటికి పెండింగ్‌లో ఉన్న ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా అవసరమైన మొక్కల పెంపకం నర్సరీలలో పూర్తి చేయాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జీవో 58 ప్రకారం ఆమోదించిన దరఖాస్తుదారుల పట్టాలను స్థానిక మంత్రి ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పంపిణీ, దృవీకరణ పూర్తి చేయాలని, ఫీల్డ్ వెరిఫికేషన్ వందశాతం పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జీవో 58,59,76 సంబంధిత దరఖాస్తులపై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఎఫ్‌వో అనీల్, ఆర్డీవో స్రవంతి, రవికుమార్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)



పేదల ఆకలి తీర్చేందుకు స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న అన్నదానానికి షిర్డి సాయిబాబా భక్తులు ఆర్థిక సహాయం అందజేసి సహకరించడం అభినందనీయమని ట్రస్టు అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని బాబా భక్తులు, ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి ఆదుకోవడంలో మానసిక సంతృప్తి ఉంటుందని, పేదల ఆకలి తీర్చేందుకు దాతలు చొరవ తీసుకుని ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా 200 మందికి అన్నదానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు జాయింట్ సెక్రటరీ యాదా సుధాకర్, పుల్లకాండం సాంబశివరావు, కనుమర్లపూడి నరసింహారావు, కాలంగి వెంకటేశ్వర్లు, వెంపటి ప్రసాద్, కత్తి నరేందర్, రామారావు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, మధుబాబు, సాయి, రంజిత్, రేపాల బ్రహ్మాజి, సాయి, మంచుకొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రచయిత పుష్పాల కృష్ణమూర్తికి సన్మానం

కోదాడ టౌన్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)



2020 సంవత్సరానికి గాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు సాహితీ పురస్కారాల ప్రధానోత్సవం మంగళవారం హైదరాబాద్ డాక్టర్ ఎన్‌టిఆర్ కళామందిర్‌లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని 11 మందిని ఎంపిక చేయగా కోదాడ ప్రాంత వాసి, కోదాడ రచయితల సంఘం అధ్యక్షుడు పుష్పాల కృష్ణమూర్తి రచించిన వెన్నెల వాకిలికి గాను పురస్కారం అందుకున్నారు. తద్వారా రూ. 20116 నగదుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకోవడం కోదాడ ప్రాంతానికి గర్వకారణమని గురువారం గుంటి రఘునాథ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గుడుగుంట్ల రంగయ్య, కోదాడ రచయితల సంఘం కోశాధికారి ఎస్ఎస్‌రావులు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక రంగుని గుడిలో కృష్ణమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## నాగమ్మ మృతికి సంతాపం

నడిగూడెం, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)



మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన ఉమ్మడిదల నాగమ్మ మృతి చెందడంతో గురువారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సంతాపం తెలిపారు. ఆమె పార్థీవదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆమె మృతి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాతాకుల మధుబాబు, రాంరెడ్డి, రమాదేవి, సురేందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, సత్యం, శ్రీను, గోపి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి కూడా నాగమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంద విజయరామారావు, దున్నా ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# సంపూర్ణ అంధత్వ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

మునగాల, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)

సంపూర్ణ అంధత్వ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి యెల్లా శ్రీశైలం ఆధ్వర్య ంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కంటి సమస్యలు ఉన్న వారు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. వైద్యాధికారి శ్రీశైలం మాట్లాడుతూ కంటి సమస్యలు నివారించడానికి ఆకుకూరలు, పండ్లు, క్యారెట్, బొప్పాయి, చేపలు, కోడిగుడ్లు ఎక్కువగా తీసుకోవాలని



తెలిపారు. ఈ సందర్భంగా 135 మందికి పరీక్షలు చేశామన్నారు. ఎక్కువ మంది దగ్గరి చూపు సమస్యతో బాధపడుతున్నారని, 42 మందికి రీడింగ్ కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. 23 మందిని ఆపరేషన్ కోసం గుర్తించినట్లు తెలిపారు. 39 మందికి కళ్లల్లో వేసుకోవడానికి చుక్కల మందు అందజేసినట్లు తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ మెడికల్ ఆఫీసర్ కత్తి రవళి, హెల్త్ సూపర్‌వైజర్లు ఆర్. వినోద, శ్రీనివాస్, కంటి వెలుగు టీమ్ మేనేజర్ లింగం రామకృష్ణ, డీఈవో శైలజ, ఎఎన్ఎంలు నర్సమ్మ, ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి, నాగమణి, నాగమ్మ, ఉపసర్పంచ్ విజయలక్ష్మి, కలకోవ మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్, కార్యదర్శి అజయ్‌కుమార్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్ లలిత, గ్రామపంచాయితీ సిబ్బంది అంజయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మహా శివరాత్రి వేడుకలు ప్రారంభం

### ఆహ్వాన పత్రిక, పోస్టర్ల విడుదల

కోదాడ రూరల్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో వేంచేసియున్న ప్రాచీన భ్రమరాంబిక సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలకు సంబంధించిన కరపత్రాలను, పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 17 నుండి 21 వరకు ఉత్సవాలు జరగనున్నాయి. 17న గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అంకురారోహణ, ధ్వజారోహణ, 18న తెల్లవారుజాము నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, ఉత్సవమూర్తులకు నవకలశ స్నపనం, రుద్రహోమం, రాత్రి 8 గంటల నుండి దివిటీ ఉత్సవం, జ్వాలా తోరణం, వేదపండితుల చేత శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, 19న నవగ్రహ హోమం, రుద్రహోమం, దుర్గా హోమం, మహా పూర్ణాహుతిన, 20న కళ్యాణమూర్తుల నంది వాహనసేవ, గ్రామంలో ఊరేగింపు మహోత్సవం, 21న పవళింపు సేవ, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్



యాదా శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నందుల లక్ష్మీనర్సింహశాస్త్రి, యాదా హనుమంతరావు, యాదా ఉపేందర్‌రావు, తుమ్మల వెంకన్న, ధనమూర్తి, లాలు, సులోచనరావు, గోపి, సోమయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి

నడిగూడెం, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)

మండలంలోని వల్లాపురం గ్రామ పరిధిలో జక్కేపల్లి శ్రీ బాలకోటేశ్వరస్వామి దేవాలయం వద్ద నిర్మించిన సీసీ రోడ్డును గురువారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. రూ. 20 లక్షల వ్యయంతో రోడ్డును నిర్మించారు. కొండ మీదకు వెళ్లేందుకు వీలుగా రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చరిత్రకు నిలువెత్తు సాక్ష్యాలు దేవాలయాలు అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, సర్పంచ్‌లు



శ్రీనివాసరావు, చంద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎంపిటిసి సంధ్య, నాయకులు పుల్లారెడ్డి, ఈదుల కృష్ణయ్య, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, పుల్లయ్య, ధన్వంతరెడ్డి, ఉపేందర్, భాస్కర్, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి రూ. 50 వేలు విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన విద్యుత్ లైన్ ఇన్స్‌పెక్టర్ నకిరేకంటి కిషోర్, రమ దంపతులు రూ. 50 వేలు గురువారం విరాళం అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. దాతలు ముందుకు వచ్చి సహకరిస్తుండడంతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పసుపు లేటి భిక్షం, మహేష్, భోనగిరి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున సేవా సమితి ఆధ్వర్యంలో వస్త్రదానం

మునగాల, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే కళ్యాణాన్ని పురస్కరించుకుని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం నిరుపేదలైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఉచిత వస్త్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు పందిరి రాజశేఖర్, వేమూరి సత్యనారాయణ, పోలంపల్లి వెంకటరామయ్య, చింతల శ్రీనివాస్, పర్వతనేని సందీప్, కొండా రాంబాబు, గ్రామ సర్పంచ్ లొడంగి సంజీవ్, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ గరిణె కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పోరుకు ఒక్కటైన మునుగోడు ,పార్టీలు కాదు ప్రజలే ముఖ్యం

పార్టీలకతీతంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
పోలీసులు ప్రజల బతుకుదెరువుకు సహకరించాలి
కాలుష్య నియంత్రణ మండలి ప్రభుత్వానికి తప్పుడు నివేదికలిస్తుంది
అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో మహాధర్నా

మునుగోడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పార్టీలు కాదు మాకు ప్రజలే ముఖ్యమని, పార్టీలకతీతంగా ఉద్యమాన్ని ఉధృత చేస్తామని, పోలీసులు ప్రజల బతుకుదెరువుకు సహకరించాలని అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండలంలోని కిష్టాపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 356, 357/1లో సన్‌లైట్ యాక్టివ్ డ్రగ్ ఇం గ్రిడియెంట్స్ రసాయనిక కంపెనీ తలపెట్టి మా బతుకుల్లో విషం చిమ్మవద్దని మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు, నారాయణపురం, చిట్యాల మండలాల అఖిలపక్ష నాయకులు మునుగోడు మండల కేంద్రంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు వ్యతిరేక కమిటీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు.



అఖిలపక్ష, స్వచ్ఛంధ సంస్థల సంస్థల నాయకులు మాట్లాడుతూ మునుగోడు ప్రాంతం దశాబ్దాలుగా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతంగా, సాగు నీటికి నోచుకోక దుర్భిక్ష ప్రాంతంగా ఉందన్నారు. ఈమధ్య కాలంలో మునుగోడు నియోజకవర్గంలో ప్రజలకు హాని కలిగించే రసాయన ఫార్మా కంపెనీలు పెట్టేందుకు ప్రయత్నిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని విమర్శించారు. ఫార్మా కంపెనీల విషవాయువుల వల్ల వాతావరణం కలుషితం కానుందన్నారు. విషవాయువుల వలన మానవుల, పశుపక్ష్యాధుల మనుగడే ప్రమాదంగా మారుతుందన్నారు. భూగర్భ జలాలు విషతుల్యమై పంటలు సైతం పండక రైతులు ఇబ్బందులు ఎదుర్కోనున్నారు. రసాయన విషవాయువులు పీల్చడం వలన ప్రజలు క్యాన్సర్, చర్మ వ్యాధులు, బ్రెయిన్, స్త్రీలకు గర్భకోశ వ్యాధులు, పుట్టబోయే పిల్లలు అంగవైకల్యం వంటి జబ్బులు రానున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు. ఫార్మా కంపెనీల మూలంగా భూగర్భ జలాలు పసుపు, ఎరుపు రంగుగా మారి వ్యవసాయానికి కూడా పోయే పరిస్థితతి ఉందని, పచ్చని పల్లెలు వల్లకాడుగా మారుతాయన్నారు. ప్రజలకు హాని కలిగించే రసాయనిక పరిశ్రమను కిష్టాపురం గ్రామ పరిధిలోని నిర్మించడానికి సన్‌లైట్ ఫార్మా కంపెనీ పేరుతో నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ పరిశ్రమ మూలంగా చుట్టుపక్కల 20 కిలోమీటర్ల మేరకు గాలి, నీరు, భూమి కలుషితమై ప్రజల మనుగడకు ప్రమాదం దాపురించనుందన్నారు. ఇప ్పటికే చౌటుప్పల్, వెలిమినేడు, పేరపల్లి, గుండ్రాంపల్లి వంటి ప్రాంతాల్లో నీరు ఎరుపు, పసుపు రంగుగా మారి వ్యవసాయ భూములు పనికి రాకుండా పోయాయి. ఈ ప్రాంతాల ప్రజలు అనేక రకాల వ్యాధులతో సతమతం అవుతున్నారు. ఇలాంటి రసాయన పరిశ్రమను గట్టుప్పల్‌లో పెట్టేందుకు ప్రయత్నిస్తే అక ్కడి ప్రజలు, రాజకీయ పార్టీలు ఆందోళనలు, పోరాటాలు చేయడంతో ఇచ్చిన అనుమతులను జిల్లా కలెక్టర్ రద్దు చేశారు. ఇలాంటి రసాయనిక పరిశ్రమ వలన భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం ఉందన్నారు. అన్ని కంపెనీలు వచ్చిన తరువాత మేము బతుకుతామా, మా ఇండ్లు, పొలాలు వదిలి మేము ఎక్కడికి పోవాలి, ఎంగిలి చిప్పలు కడుక్కుంటూ మేము రోడ్డు పాలు కావాల్నా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కూడా జరగకుండా ఫార్మా కంపెనీ నిర్మాణం కోసం సాగుతున్న వ్యవహారంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాంతంలో పరిశ్రమ వద్దే వద్దంటూ స్థానికులు గ్రామసభ ఏర్పాటు చేసి పాలకవర్గం, గ్రామ ప్రజలు, మహిళల ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, కలెక్టరేట్‌లో వినతులు ఇవ్వడం జరిగింది. టిఎస్ ఐపాస్ ద్వారా జారీ చేసిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని, ఫార్మా కంపెనీ కాలుష్యం కారణంగా ఇక్కడ మనుషులు బతికే పరిస్థితి లేదని వాపోతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి కూడా ఈ ప్రాంతంపై తప్పుడు నివేదికలు అందించి ఇక్కడ ఫార్మా కంపెనీల ఏర్పాటుకు కృషి చేస్తుందని, ఇలాంటి తప్పుడు నివేదికలను మరలా అందిస్తే కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఎంపిపి కర్నాటి స్వామి, వైస్ ఎంపిపి అనంతవీణ లింగస్వామి యాదవ్, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి చలమల్ల కృష్ణారెడ్డి, ఎఐసిసి సభ్యురాలు పాల్వాయి స్రవంతి, పున్నా కైలాష్‌నేత, చాపల శ్రీను, ఈదులకంటి కైలాష్, తీర్పరి వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, స్వచ్ఛంధ సంస్థ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరచెర్ల మునిస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లు

చందంపేట,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:

కాకతీయుల కాలంనాటి పురాత ఆలయంలో మహాశివుడు కొలువుదీరాడు. ఆలయం పక్కనే పారుతున్న జలపాతం. ఇలా ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న ఆలయం దశాబ్దాలుగా మరుగున పడిపోయింది. ధూపదీప నైవేధ్యాలకు నోచుకోలేక పోయింది ఈ ఆలయం. మహాశిరాత్రి పర్వదినం సందర్భంగా చందంపేట మండలం దేవరచెర్ల మునిస్వామి ఆలయంలో ప్రతిసంవత్సరం మాదిరిగానే ఏర్పాట్లుచేస్తున్నారు. 450అడుగుల ఎత్తులో:మునిస్వామి గుట్ట 450అడుగుల ఎత్తులో ఉన్న ఈ శివాలయం చరిత్ర గురించి వివిద పత్రికలలో కథనాలు వచ్చినా ప్రభుత్వ స్పందన లేదని అక్కడి భక్తులు చెబుతున్నారు. ఎన్నెన్నో విశేశాలు:కొండపై కొలువై ఉన్న శివలింగాన్ని ఎల్లప్పుడూ గుట్టల నుండి జాలువారుతున్న నీటిపరవళ్లు అభిషికిస్తూనే ఉంటాయి. వ



నిస్వామి ఆలయాన్ని గుట్ట కింది భాగంలో నిర్మించారు. ముందు స్థంభాలను మాత్రమే నిలబెట్టి వెనుక భాగంలో గుట్టనే ఆలయంగా మలిచారు. ఓచోట చతురస్రాకారంలో ఉన్న ఇటుకలతో ఒక నిర్మాణం ఉంది, ఆ ఇటుకలు కేవలం 200ల నుంచి 300ల గ్రాముల బరువుమాత్రమే ఉన్నాయి. ఈ ఆలయానికి అపవిత్రంగా వెళితే అక్కడి కందిం ాగలు, గబ్బిలాలు హాని చేస్తాయని ఇక్కడి గిరిజనులు విశ్వసిస్తారు. గుడిలోనే కాకుండా శిధిలావస్థకు చేరిన మరొక



ఆలయం ఆనవాళు ్లకూడా ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ శివలింగంచుట్టూ చిన్నసైజులో మరో 20చిన్న లింగాకారాలున్నాయి. ఆలయం పక్కనే ఒక గుహ లాంటి నిర్మాణం ఉంది. ఇక్కడినుండి శ్రీశైలం వరకు రహస్య సొరంగం మార్గం ఉందని స్థానికులు చెబుతుంటారు. ప్రతి ఏటా ఇక్కడ బావోజీలు పూజలు నిర్వహిస్తారు. దేవరచెర్ల గుట్టకు బస్సు సౌకర్యంఇలా:ఆలయానికి చేరుకోవడానికి దేవరకొండ నుండి వయా పొగిళ్ల బస్సు సౌకర్యం ఉందని, దేవరకొండ నుండి 40కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరచెర్ల గ్రామానికి చేరుకుని అక్కడినుండి సుమారు 5కి.మీ. నడిస్తే చేరుకునే ప్రాంతం మునిస్వామి గుట్ట. 18న మహాశివరాత్రి పర్వదిన వేడుకలు:మండలంలోని యలమంద గ్రామ పంచాయితీ దేవరచెర్ల తండాలో శ్రీముని శివాలయం ముస్తాబయ్యింది. వేడుకలకు ఏర్పాట్లకోసం శ్రీమనుని దేవుని హేమా సాకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కేతావత్ హేమ్లానాయక్ ,వైస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, సభ్యులు ప్రతాప్‌నాయక్; బాదర్‌సింగ్, బావోజి లక్ష్మణ్ నాయకన ,సర్పంచ్ నెహ్రూనాయక్ దగ్గరుండి పర్యవేక్షించారు. కార్యక్రమంలో భక్తులకు అన్నిసౌకర్యాలు తాగునీరు, అన్నదాన కార్యక్రమాలు, విధిగా నిర్వహించబడతాయని ,మహాశివరాత్రి పర్వదినానా భక్తులు భారీగా తరలిరానున్నారని వారు తెలిపారు.

# ఆలయ పున:నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన

తిప్పర్తి,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:



తిప్పర్తి మండలంలోని మామిడాల గ్రామంలో పురాతన పార్వతి శంభులింగేశ్వరస్వామి ఆలయ పున:నిర్మాణ, ధ్వజ ప్రతిష్టామహోత్సవంలో గురువారం నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, శిలాఫలకాన్నిఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసిఆర్‌నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎటువంటి ఆదాయంలేని దేవాలయాలకు ధూపదీప నైవేద్యం కింద 6వేల రూపాయలు అందజేస్తున్నారని ,ఇప్పటికే 1200కోట్ల రూపాయల వ్యయంతో యాదగిరి గుట్ట లక్ష్మినరసింహస్వామి క్షేత్రాన్ని వైభవంగా తీర్చిదిద్దారని అన్నారు. రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన దేవాలయాలకు వందలకోట్ల రూపాయలు వెచ్చించి పునర్వైభవాన్ని కలుగజేస్తున్నారని కేసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా వారికి ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించాలని అర్చకులను పాలక కమిటిని కోరారు. ఈ ఉత్సవంలో ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, ఎంపిటిసిలు కొత్తపల్లి సిరివెన్నెల ఈదయ్య, ఊట్కూరు సందీప్‌రెడ్డి, కడారి రామలింగ రామలింగమ్మ రామలింగయ్య, మండల పార్టీ కార్యదర్శి వనపర్తి నాగేశ్వర్‌రావు, నాయకులు కందుల లక్ష్మయ్య, బొల్లెద్దు వెంకన్న, కొత్తపల్లి సైదులు, అనుములపురి నవీన్, ఆలయ చైర్మన్ అంతటి చెన్నకేశవులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ముగిరి ,గుర్రం వెంకట్‌రెడ్డి, కిన్నె రఘు, నామ రవిచంద్ర, సురేందర్, ఎస్‌టి సెల్ అధ్యక్షులు నల్లగొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం:

అనంతగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని పాలారం, పాలారం తండా, చనుపల్లి గ్రామాలకు చెందిన సుమారు 100 కాంగ్రెస్ కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే నాయకుడు లేడన్నారు. కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు దిగజారిపోతుందన్నారు. పేదల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలో చేరిన కార్యకర ్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఎంపిటిసి సంధ్య సైదులు, టిఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, వెంపటి వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, మట్టపల్లి శ్రీనివాస్, కంటు నాగార్జున, పుల్లయ్యగౌడ్, వెంకన్న, ధన్వంత్‌రెడ్డి, భిక్షం, సంపెట ఉపేందర్, తుమ్మలపల్లి భాస్కర్, ప్రసాద్‌రెడ్డి, తాజ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.